TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 83 శుక్రవారం, ఏప్రిల్ 17, 2026 , పేజీలు - 08 వెల : 4/-

న్యాయమిత్ర న్యూస్

నమస్తే భారత్

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనలను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులకు మరియు వాటికి సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 9490617666

# కుటుంబ సర్వే

## డేటా వెల్లడించిన ప్రభుత్వం.




**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. బుధవారం రాత్రి మంత్రులు సర్వేకు సంబధించిన పూర్తి వివరాలను విడుదల చేశారు. ఇవి ప్రజలకు అందుబాటులో ఉండేలా. ఇక సర్వేలోని వివరాలు చూసుకుంటే..రాష్ట్రవ్యాప్తంగా కోటి 12 లక్షల 36 వేల 849 కుటుంబాలను (97.10) సమగ్ర సర్వే చేసి మొత్తం 3 కోట్ల 55 లక్షల 50 వేల 759 మంది జనాభా వివరాలను ప్రభుత్వం సేకరించింది. ప్రభుత్వ కులగణన లెక్కల ప్రకారం రాష్ట్రం జనాభాలో అత్యధిక శాతం బీసీలు ఉన్నట్టు తెలుస్తోంది.వివిధ సామాజిక వర్గాల జనాభా వివరాలు చూసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనాభాలో బీసీలు -- 56.36 శాతం మంది ఉండగా, ఎస్సీలు -- 17.42 శాతం , ఎస్టీలు -- 10.43 శాతం , ఓబీసీలు -- 15.79 శాతం మంది ఉన్నారు. ఇక కులం లేదని చెప్పిన వారు 4 శాతం ఉన్నట్టు అధికారులు తెలిపారు. అయితే సమగ్ర కులగణన సర్వే లెక్కల ప్రకారం బీసీ కులాలలో టాప్ 20 జనాభా ఉన్న సామాజిక వర్గాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. బీసీలలో ముదిరాజ్ సామాజికవర్గం 7.4 శాతం జనాభాతో మొదటి స్థానంలో ఉండగా, 0.2 శాతం జనాభాతో మేదరి సామాజికవర్గం 20వ స్థానంలో ఉంది.ఇక అత్యధిక జనాభా ఉన్న టాప్ 20 కులాల ఏవని చూసుకుంటే. బీసీల్లో ముదిరాజ్‌లే ఎక్కువ ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26 లక్షల 39 వేల మంది అంటే దీజ జనాభాలో 7.4శాతం ముదిరాజ్‌లు ఉన్నారు. ఆ తర్వాత స్థానం యాదవ, గొల్ల సామాజికవర్గానిని చెందిన 20 లక్షల 18 వేల 725 మంది ఉన్నారు. బీసీల్లో ఈ సామాజిక వర్గానికి చెందిన వారి సంఖ్య 5.7 శాతంగా ఉంది. ఇక బీసీల్లోని మరో కీలకమైన గౌడ కమ్యూనిటీ 3వ స్థానంలో ఉంది. ఈ కమ్యూనిటీలో సుమారు 16 లక్షల 30 వేల 187 మంది ఉన్నారు. తర్వాత మున్నూరు కాపు, 3.6 శాతంతో 13 లక్షల 75 వేల 18గా మంది ఉండగా. 11 లక్షల 82 వేల 252 మంది పద్మశాలి కుటుంబాల నుంచి ఉన్నారు.ఇక.. రజకులు 9 లక్షల 95 వేల 972 మంది ఉంటే.. కురుమ, కురుబ సామాజికవర్గం వారు 7 లక్షల 95 వేల 822 మంది ఉన్నారు. ఒడ్డు , వడ్డెర కమ్యూనిటీ 6 లక్షల 43 వేలు ఉంటే అగ్నికుల క్షత్రియ వర్గానికి చెందిన వారు 5లక్షల 27 వేలు మంది ఉన్నారు. ఇక నాయి బ్రాహ్మణులు 4లక్షల 33 వేల మంది, కుమ్మర సమాజిక వర్గానికి చెందిన వారు 4 లక్షల 31 వేల మంది ఉన్నారు. అలాగే వడ్రంగి వాళ్లు 4 లక్షల 7వేల మంది, వాల్మీకి, బోయ సమాజిక వర్గానికి చెందిన వారు 3లక్షల 59 వేల మంది ఉన్నారు. అలాగే దూదేకుల వారు , 2లక్షల 69 వేలు , స్వర్ణకార వారు 2 లక్షల 48 వేలు, పెరిక వారు 2 లక్షల 30 వేలు, కమ్మరి వారు 1 లక్ష 65 వేలు, ఉప్పర వారు 1 లక్ష 24 వేలు, గంగి రెద్దుల వారు 92 వేల మంది, మేదరి సామాజిక వర్గానికి చెందిన వారు 77 వేల మంది ఉన్నారు.ఇక సమగ్ర కులగణన సర్వే నివేదిక ప్రకారం మొత్తం జనాభాలో 10.3 శాతం జనాభా అంటే 36 లక్షల 57 వేలు మందితో మాదిగ సామాజికవర్గం టాప్ ప్లేస్‌లో ఉండగా. రెండో ప్లేస్‌లో ముదిరాజ్‌లు, మూడవ స్లేప్‌లో 3వ ప్లేస్‌లో లంబాడీ/బంజారా వాళ్లు ఉన్నారు. ఇక 4వ స్థానంలో యాదవులు, 5వ స్థానంలో తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఇక చివరగా 1.1 శాతం జనాభాతో గోండ్ సామాజికవర్గం 20వ స్థానంలో ఉంది.

# పెట్టుబడులు పెట్టండి

## అమెరికా పారిశ్రామికవేత్తలకు



**హైదరాబాద్, ఏప్రిల్ 16:** అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో మంత్రి శ్రీధర్ బాబు ((గురువారం) సమావేశమయ్యారు. తెలం గాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఎ.షియల్ ఇంటెలిజెన్స్ , సైబర్ సెక్యూరిటీ రంగా ల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. ద్వారా 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహా త్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు.ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం.

# పార్లమెంట్ సాక్షిగా

## తెలంగాణకు అవమానం జరిగింది



**హైదరాబాద్ :** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్న ం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని, వాటిని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అలాగే తేజస్వి లోక్‌సభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యా నించారు. 'తెలంగాణ డీఎన్ఏ ఉన్న ఎవరైనా తేజస్వి వ్యాఖ్యలను ఖండించాలి. ఈ విషయమై తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు స్పందించడం లేదు? తేజస్వి సూర్య ఓ తెలివిలేని వ్యక్తి(అసభ్య పదజాలం వాడుతూ). తెలంగాణ ఏర్పాటుపై ఇంత అజ్ఞానంగా మాట్లాడతారా? రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్రాన్నే అవమానిస్తారా.? తేజస్వి రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడారు. పోరాటం ద్వారా ఏర్పాటైన తెలంగాణను అవమానించారు' అని పొన్నం పేర్కొన్నారు.మరోవైపు.. తెలంగాణపై తేజస్వి సూర్య దాడిని బీఆర్ఎస్ కూడా ఖండించింది. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగానికి అవమానం జరిగిందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. తెలంగాణ ఎంపీలకు పౌరుషం ఉందా అని ప్రశ్నిస్తూ.. రాష్ట్రాన్ని అవమానిస్తుంటే ఢిల్లీలో ఊడిగం చేస్తున్నారా అని మండిపడ్డారు. 'ఢిల్లీలో డప్పు కొట్టే ఎంపీలకు తెలంగాణ ఆత్మ గౌరవం పట్టదా? తేజస్వి సూర్య అజ్ఞాన సూర్యుడు. బలిదానాల చరిత్ర తెలంగాణ.. అది నీ బుర్రకెక్కితేనే నోరు తెరువు. మొరిగే ఎంపీలని ఆపండి.. లేదంటే తెలంగాణ గడ్డపై బీజేపీకి అడుగుపెట్టే అర్హత లేదు' అని సూర్య ప్రసంగంపై ఘాటుగా స్పందించారు శ్రవణ్.అటు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా ఎంపీ తేజస్వి వ్యాఖ్యలపై మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా రాష్ట్రానికి అవమానం జరిగిందని.. తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ సూర్య క్షమాపణలు చెప్పాలని హరీశ్ డిమాండ్ చేశారు.

### ఈ రాజ్యాంగ సవరణ బిల్లు

# దేశ చరిత్రలోనే గొప్పది



**న్యూ ఢిల్లీ :** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు.ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు' పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు.అన్ని పార్టీలు మద్దతివ్వండి.. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయనివ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే. వారు తమ హక్కుల కోసం 30 ఏళ్లుగా పోరాడుతున్నారు. తమ శక్తి నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ బిల్లు వెనుక ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు. ఈ విషయంలో రాజకీయం చేయొద్దు. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.

### చెల్పూర్ కేటీపీపీ ప్లాంట్‌లో

# అగ్నిప్రమాదం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా:** చెల్పూర్ కేటీపీపీ (కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్)లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్లాంట్ ఆవరణలో నిల్వ ఉంచిన రిజెక్ట్ కోల్ నిల్వల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎండ తీవ్రత కారణంగా బొగ్గు నిల్వల్లో వేడి పెరిగి ఈ మంటలు అంటుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనతో కిలోమీటర్ల మేరకు నల్లని పొగ వ్యాపించింది, దీంతో పరిసర ప్రాంతాల ప్రజల్లో భయాందోళన నెలకొంది.సమా చారం అందుకున్న వెంటనే ప్లాంట్ అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు. పరిస్థితిని కంట్రోల్‌లోకి తెచ్చేందుకు అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారు. ఈ ఘటన కారణంగా విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# భగ్గుమంటున్న సూర్యుడు



ఏప్రిల్ నెలలోనే నిప్పులు చెరిగే ఎండలు జనాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలోని పలు నగరాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 నుంచి 44 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. బుధవారం కూడా రాష్ట్రవ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా వరంగల్ జిల్లాలో 44 డిగ్రీలు నిర్మల్ జిల్లా తానూరులో 43.5 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్‌లో 43.5 డిగ్రీలు నమోదయ్యాయి. ఇక రాబోయే రోజుల్లో ఈ ఉష్ణగ్రోతలు మరింత పెరిగే అవకాశం ఉందని కొన్ని జిల్లాల్లో ప్రస్తుత ఉష్ణోగ్రతల కంటే 2 -3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.గురువారం కొన్ని జిల్లాలో అధిక రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని. శుక్ర, శనివారాల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, గద్వాల, వనపర్తి జిల్లాలో అధిక ఉష్ణోగతలతో పాటు తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ జిల్లాల్లో సుమారు 41 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని పేర్కొంది.ఇక ఏపీలో మరో రెండు రోజుల పాటు భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతాయిని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ, రేపు పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల మధ్యకు చేరే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని పేర్కొంది. బుధవారం 275 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని.. గురువారం మన్యం, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, మార్కాపురం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో గరిష్ఠంగా 43-44 మధ్య ఉష్ణోగ్రతలు నమోదుకు అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలక ు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## తెలంగాణను పాకిస్థాన్‌తో పోల్చుతారా

## తేజస్వి సూర్యపై హరీష్ రావు ఫైర్!



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్య లపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. పార్లమెంట్‌లో కూర్చుని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడటం దుర్మార్గమని ఆయన ధ్వజమె త్తారు. వేలాది మంది యువత త్యాగాలు, దశాబ్దాల పోరాటం వల్ల సిద్ధించిన తెలంగాణన ు ఒక విద్వేషపూరిత విభజనతో పోల్చడం అమరుల త్యాగాలను అవమానించ డమేనని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ ద్వంద్వ నీతిని ప్రశ్నించిన హరీష్:తెలంగాణ ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా జరిగిందని, ఈ ప్రక్రియను విమర్శించే నైతిక హక్కు బీజేపీకి లేదని హరీష్ రావు స్పష్టం చేశారు. "ఒకవేళ తెలంగాణ ఏర్పాటును ఇండియా-పాకిస్థాన్ విభజనతో పోల్చితే, మరి ఆనాడు పార్లమెంట్‌లో విభజన బిల్లుకు బీజేపీ ఎందుకు మద్దతు ఇచ్చింది?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోడీ నుంచి సాధారణ ఎంపీల వరకు అందరూ తెల ంగాణపై విషం చిమ్మడమే పనిగా పెట్టు కున్నారని, దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలా ంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

# గ్రేటర్‌లో 41 మంది ఎమ్మెల్యేలు!

## డీలిమిటేషన్‌తో మారనున్న రాజకీయ ముఖచిత్రం



**హైదరాబాద్ :** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన తెరమీదకు రావడంతో రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా ఆసక్తి పెరిగింది. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన పునర్విభజన జరుగుతుందని కేంద్రం స్పష్టం చేయడంతో ఎక్కడ ఏ నియోజకవర్గం ఏర్పడుతుందనే చర్చ ఊపందుకుంది. రాజకీయ వర్గాల మధ్య వాడివేడిగా ఈ అంశంపై చర్చ సాగుతోంది. మరోవైపు హైబ్రిడ్ పద్ధతిలో పునర్విభజన చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేస్తున్న విషయం విధితమే. హైదరాబాద్‌లో రోజురోజుకు జనాభా విస్తరించడంతో పునర్విభజనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల జనాభా ఎక్కువగా ఉంది. ఇక్కడ ఎక్కువ సీట్లు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌లో దాదాపు 7 సెగ్మెంట్లు కొత్తగా వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు యోచిస్తున్నారు. లోక్‌సభ స్థానం పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇదీ పరిస్థితి : 2004 తర్వాత రాజధాని ప్రాంతం చాలా వేగంగా అభివృద్ధి చెందింది. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లాకు వలసొచ్చిన వారి సంఖ్య లక్షల్లోకి చేరింది. నగర శివారు ప్రాంతాలు కూడా భారీ ఎత్తున అభివృద్ధి చెందాయి. ప్రస్తుతం మెట్రో నగరంలో కలిసిపోయి సింగపూర్, మలేషియా తరహాలో ఆకాశహర్మ్యాలు ఆవిర్భవించాయి. మరోవైపు జనసాంద్రత కూడా భారీగా పెరిగింది.

# కూరగాయ వ్యాపారస్తులను మోడల్ మార్కెట్లోకి మార్చాలి


**- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**





**నమస్తే భారత్ :-మరిపెడ**
వీధుల్లో ఉన్న చిరు కూరగాయ వ్యాపారస్తుల్ని వెంటనే మోడల్ మార్కెట్ లోకి మార్చాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మరియు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని నిరుపయోగంగా ఉన్న మోడల్ మార్కెట్ ను సిపిఐ బృందం సందర్శించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి 2022లో అందుబాటులోకి తెచ్చిన మోడల్ మార్కెట్ ని కూరగాయ వ్యాపారస్తులు కొన్ని రోజులు మాత్రమే ఉపయోగించుకొని తిరిగి వీధుల్లో వ్యాపారం చేయడం.వలన వాహనదారులుషాప్ వ్యాపారస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. నూతన పాలకమండలి దృష్టిసారించి నిరుపయోగంగా ఉన్న మోడల్ మార్కెట్ ను వ్యాపారస్తులు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని , అదేవిధంగా చేపలు అమ్ముకునే వారికి కూడా అదే మార్కెట్లో కొంత స్థలం కేటాయించాలని కోరారు.సంత నుండి బయటకు వెళ్లడానికి వెనుక వైపు ఉన్న దారిని తిరిగి ఉపయోగం లోకి తీసుకు రావడం పై దృష్టి పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, తురక రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మారెప్పకుమద్దతుగాప్రచారంలో దూసుకుపోతున్న,కాంగ్రెస్ నాయకులు



**నమస్తే భరత్,,రిపోర్టర్ లక్ష్మణ్,,,,,16/ 4/2026/నారాయణపేట జిల్లా** మక్తల్ మున్సిపల్ పరిధిలో ఈనెల 18న జరగబోయే ఆరవ వార్డు ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు....వార్డులోని ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎరుకలి మారెప్ప ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మారెప్పకు మద్దతుగా ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు రాధా లక్ష్మారెడ్డి,కట్టా సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితర స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు

# లంబాడీల ఐక్య వేదిక చేస్తున్నది పేరు మార్పు ఉద్యమం కాదు కేవలం పేరు చేర్పు ఉద్యమం మాత్రమే

**- లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త.జాదవ్ రమేష్ నాయక్**




**నమస్తే భారత్ :-మరిపెడ**
కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగా కొంచెం ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది మీడియా మిత్రులు దీనిని సమాజం కి తెలియచేయడానికి మీ వంతు కృషి చేయండి.మాకుల భావసంగ్ బావా మ్యారమా భవానీ క్షేత్రం గురించి లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యం లో జరుగుతున్న ఉద్యమము పేరు మార్పు ఉద్యమం కాదు కేవలం పేరు చేర్పు ఉద్యమం మత్రమే అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త ఆధ్వర్యం లో లంబాడీల ఐక్య వేదిక జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలపడం జరిగింది.కొన్ని వార్తలు పుకార్లు వలన కొంచెం ఉద్రిక్తత వాతావరణం ఈ సారి మాకుల జాతర, మజీర్ హాట్ జాతర, మజ్జి దేవేర్ జాతర జరగడానికి కారణం పుకార్లు మాత్రమే అని కొట్టి పారవేశారు.గురువారం మాకుల జాతర కు కానీ మాకుల గుడి కి కానీ లంబాడీలు కేవలం భావసంగ్ బావా ను మొక్కడనికి వస్తారు అలాగే మ్యారమా భవాని నీ మొక్కనికి వస్తారు కావున ఆ పేర్లను ఉన్న పేర్లకు అదనంగా చేర్చాలి అని మాత్రమే లంబాడీల ఐక్య వేదిక తరుపున పెరు చేర్పు ఉద్యమం చేస్తున్నాము అని తెలియచేశారు, ఇది మార్పు ఉదయం కాదు ఇది కేవలం చేర్పు ఉద్యమ మాత్రమే అని విలేకరుల సమావేశం లో చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో డోర్నకల్ నియోజక వర్గ ఇంచార్జీ ప్రవీణ్ నాయక్ బానోతు, మహబూబాబాద్ జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు బాసు నాయక్ గుగులోత్, మరిపెడ మండల జనరల్ సెక్రటరీ దేవేందర్ నాయక్, మరిపెడ మండల కార్యదర్శి అశోక్ నాయక్, మరిపెడ మండల సాంస్కృతిక కార్యదర్శి ప్రభాకర్ నాయక్,మరిపెడ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్ నాయక్, మరిపెడ మండల జాయింట్ సెక్రటరీ రాజేష్ నాయక్ భూక్యా తదితరులు పాల్గొన్నారు

# దళిత మహిళపై దాడిచేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ డిమాండ్ చేశారు**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 16:**రంగారెడ్డి జిల్లా జిల్లెడు చౌదరి గూడ మండల పరిధిలోని ఎదిర గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది ఓదళిత మహిళపై కొందరు వ్యక్తులు అమానుషంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన స్థానికంగా ఆందోళనకు గురి చేసింది మహిళ అని కూడా చూడకుండా కర్కాశంగా వ్యవహరించిన దుండగులపై అటెండ్ మర్డర్ మరియు ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసులను నమోదు చేసి నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలని బాధితురాలుకు తక్షణ సహాయం కింద పది లక్షల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం వారి కుటుంబానికి రక్షణ కల్పించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పోలీస్ శాఖవారు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెట్టి నిందితులకు కఠిన శిక్షలు వేస్తేనే భవిష్యత్తులో దళితులపై ఇలాంటి దాడులు జరగకుండా ఉంటాయని తెలియజేస్తూ షాద్ నగర్ ఏసిపి గారు ప్రత్యేక చొరవ తీసుకొని నిందితులను తక్షణమే కఠినమైన శిక్షలు వేస్తేనే మహిళా బాధ్యతరాలకు తగిన న్యాయం జరుగుతుందని సింగపాగ జంగయ్య మాదిగ తెలిపారు.

# వలసలు ఆగేనా?.. ప్రాణాలు కాపాడేనా?

**లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సాధనకై ఏఐఎస్ఎఫ్ ఆకాష్ నాయక్ గళం**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 16:**జిల్లేడు చౌదరి గూడెం మా ప్రాంతం నుంచి వలసలు ఆగేది ఎప్పుడు?.. మా బిడ్డలు మృతదేహాలై తిరిగి రావడం ఆగేది ఎప్పుడు? అంటూ ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉమ్మడి మహబూబ్నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ) బృందంతో కలిసి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన, పాలకుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సాగునీరు లేకపోవడం, స్థానికంగా ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల గిరిజన తండాల నుంచి వేలాది మంది యువకులు ముంబై, పుణే వంటి మహానగరాలకు వలస వెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు. అక్కడ ప్రమాదాలకు గురై కొందరు ప్రాణాలు కోల్పోయి, మృతదేహాలుగా స్వగ్రామాలకు చేరుతున్న ఘటనలు హృదయ విదారకమని ఆవేదన వ్యక్తం చేశారు.లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తయితేనే ఈ ప్రాంతానికి జీవం వస్తుందని, వలసలు తగ్గుతాయని ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మిస్తామని చెప్పి ఆలస్యం చేయగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు.బడ్జెట్లో నిధుల కేటాయింపులు లేకపోవడం, క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కాకపోవడం వల్ల ఈ ప్రాజెక్టు కేవలం ప్రకటనలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. జిల్లేడ్ చౌదరిగూడ, ఫరూఖ్నగర్ మండలాల ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని ఆరోపించారు.ప్రభుత్వం వెంటనే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి పరిపాలనా అనుమతులు (ప్రభుత్వ ఉత్తర్వులు) జారీ చేసి పనులు ప్రారంభించాలని, వలసలను నిరోధించేందుకు ప్రత్యేక ఉపాధి ప్రణాళికను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు తమ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ప్రాంత అభివృద్ధి కోసం ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.లేకపోతే, ఉమ్మడి మహబూబ్నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో తండాల నుంచి 'జల పోరు'ను ఉధృతం చేస్తామని ఆకాష్ నాయక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు, స్థానిక గిరిజన యువత, రైతులు పాల్గొన్నారు.

# బలంగా ప్రతిఘటిస్తేనే సమస్యలు పరిష్కారం

**- దశల వారి ఉద్యమానికిచేయూత ఇవ్వండి**



**నమస్తే భరత్,,16/4/2026/నారాయణపేట జిల్లామక్తల్**
ఏప్రిల్ 17న తహసిల్దార్లకు టీజీఈ జెఎసి వినతి పత్రం,/నారాయణపేట జిల్లా ఏప్రిల్ 16 మక్తల్... పెండింగ్ సమస్యలపై ముక్తకంఠంతో బలంగా ప్రభుత్వంపై ప్రతిఘటిస్తేనే
ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరిస్తుందని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ అన్నారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్లకు సమస్యలు పరిష్కారం కోరుతూ వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని ఇఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# శివ శంకర్ కు శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ, పేట జిల్లా కార్యదర్శి,నరసింహులు



**న నమస్తే భారత్,,16=4=2026=నారాయణ పేట జిల్లా**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు కొత్తగూడెం ఎమ్మెల్యే గారు వారి మోకాలు శాస్త్ర చికిత్స అనంతరము పార్టీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా వారికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి టి నర్సింలు మరియు నాగర్ కర్నూలు జిల్లా ఏఐటియుసి కార్యదర్శి శివశంకర్ వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# బీసీ మహిళల సబ్ కోటా కోసం కొనసాగుతున్న పోరాటం మట్టా జయంతి గౌడ్ దీక్షకు మద్దతు తెలిపిన..

**బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్**
**తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్**





**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 16:**మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ మహిళా జేఏసీ చైర్మన్ మట్టా జయంతి గౌడ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరింది. హిమాయత్ నగర్లోని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద జరుగుతున్న ఈ దీక్షకు సంఘీభావం తెలిపిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి. జి విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ మహిళలకు రాజకీయ అధికారం దక్కకుండా అగ్రవర్ణాలకే లబ్ధి చేకూర్చేలా కేంద్రం బిల్లును తీసుకురావడం అన్యాయమని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున ఈ పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.సామాజిక న్యాయం జరగాలంటే బీసీ మహిళలకు సబ్ కోటా తప్పనిసరి అని డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లు:1. మహిళా బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా కేటాయించాలి. 2. బీసీ జనగణన చేపట్టి జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ కోటా ఇవ్వాలి.తమ డిమాండ్లు నెరవేరే వరకు ఈ దీక్షను విరమించే ప్రసక్తే లేదని మట్టా జయంతి గౌడ్ మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ చేశారు.

# మక్తల్ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు,,



**నమస్తే భరత్16=4=2026=నారాయణపేట జిల్లా** మక్తల్ లో పోలీస్ స్టేషన్లో రోడ్డు ప్రమాదాలనివారానె ప్రధాన,లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన,ఏ ఆర్ ఆరు ఐ వి ఈ,అలాఐ వి, అవగాహనకార్యక్రమంలోభాగంగా మక్తల్ సర్కిల్ పరిధిలో డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారుఈ శిబిరం మక్తల్ పోలీస్ స్టేషన్,లోనిర్వహించారు,పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొనివినియెగి0చుకునారు,ఈ కార్యక్రమం లో మక్తల్,మగన్నూర్,ఉట్కూర్,కృష్ణ,పలు ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు కంటి వైద్య శిబిరం





**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో పినపాక కరకగూడెం మణుగూరు, అశ్వాపురం మండలాలలో ఆటోలు, లారీలు నడుపుతున్న డ్రైవర్లకు ఉచిత మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో డీవీ ఫంక్షన్ హాల్ ఉచిత కంటి వైద్య శిబిరం మణుగూరులో నిర్వహించారు. నాలుగు మండలాల నుండి సుమారు 200 పైచిలుకు డ్రైవర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొనారు. ఈ వైద్య శిబిరంలో ముందుగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి సంజీవరావు మాట్లాడుతూ.. దృష్టిలోపం నివారణ,కలర్ బ్లైండ్నెస్ గురించి వివరంగా తెలియపరిచారు. మణుగూరు సబ్ డివిజన్ డి.ఎస్.పి రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాలు,హెల్మెట్ ధరించటం, దృష్టిలోపం ఉన్నవారు కళ్లద్దాలు ధరించి డ్రైవింగ్ చేయుట, కలర్ బ్లైండ్నెస్ ఉన్నవాళ్లు కలర్స్ ని గుర్తించకుండా రోడ్డుపై వాహనాలు నడిపి యాక్సిడెంట్లు చేయటం వీటన్నిటిమీద చర్చించి,. అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌరీ ప్రసాద్, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సునీల్, మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్స్ నాగబాబు, అశోక్ రెడ్డి, వెంకటేశ్వరావు లు పాల్గొని ప్రసంగించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. మణుగూరు ఎస్సై నగేష్, వైద్య శిబిరం ఇంచార్జి గా వ్యహరించారు

## పెండింగ్‌లో ఉన్న అటవీ, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ అంకిత్

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం, బ్యూరో (మూర్తి)**




గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్‌తో కలిసి అసైన్డ్ భూముల అంశంపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అసైన్డ్ భూములకు సంబంధించిన వివిధ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అసైన్డ్ భూములపై అక్రమ ఆక్రమణలను కఠినంగా అరికట్టాలని, ఎక్కడైనా అక్రమాలు గుర్తించిన వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూముల రికార్డులను సక్రమంగా నవీకరించి, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు . సర్వే నెంబర్ వారీగా ప్రభుత్వ, అటవీ, అసైన్డ్ భూముల పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదికలను తక్షణమే అందజేయాలని సూచించారు. భూముల ప్రస్తుత స్థితి, ఎదురవుతున్న సమస్యలు, ఆక్రమణల వివరాలు వంటి అంశాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఆక్రమణకు గురైన భూములపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో మరే ఇతర ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అటవీ భూములు, అసైన్డ్ భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అసైన్డ్ భూములకు సంబంధించిన అన్ని అంశాలలో నిర్లక్ష్యం లేకుండా, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ రెవెన్యూ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు

# కొందుర్గు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా టి. విక్రమ్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక








**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 16:** కొందుర్గు,మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొందుర్గు మండలంలోని గంగన్నగూడ గ్రామ సర్పంచ్ టి. విక్రమ్ రెడ్డిని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మండలంలోని సర్పంచులందరూ సమిష్టిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని కూడా ప్రకటించారు.నూతన కార్యవర్గ వివరాలు.మండల అభివృద్ధి మరియు సర్పంచుల సంక్షేమం ధ్యేయంగా ఈ క్రింది వారు బాధ్యతలు స్వీకరించారు:అధ్యక్షులు: టి. విక్రమ్ రెడ్డి (గంగన్నగూడ సర్పంచ్)ఉపాధ్యక్షులు: గోపాల్ నాయక్ప్రధాన కార్యదర్శి: బోయ అశోక్ (పర్వతాపూర్ సర్పంచ్)కార్యదర్శి: చర్లగూడ శారద నర్సింలు (లాలాపేట్ సర్పంచ్)కోశాధికారి: రాజు, పత్తి శ్రీశైలం, జ్యోతి కార్యవర్గ సభ్యులు: పసుపుల అనుష అమరేందర్ రెడ్డి, బేగరి రమేష్, మల్లని యాదయ్య.సమస్యల పరిష్కారమే నా ధ్యేయం: విక్రమ్ రెడ్డి ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి, అలాగే మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘం బలోపేతానికి పాటుపడతానని పేర్కొన్నారు.పాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జాంగిర్, పద్మా రెడ్డి, టి. కృష్ణారెడ్డి, రవి, రమేష్, జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి, జంగమ్మ, శేఖర్ రెడ్డి, యాదయ్య, యాదమ్మ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అడవిలో అక్రమంగా మట్టి తవ్వకాలు

- డోలోమైట్ రాయి వంటి విలువైన ఖనిజ సంపద మాయం
- వన్యప్రాణులకు ముప్పు
- పర్యావరణానికి ప్రమాదం







**నర్సంపేట (నమస్తే భారత్ ) :**
వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట శివారు టేకుల తండా సమీపంలోని పోచారం అటవీ ప్రాంతంలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి కొందరు " మట్టి దందా " సాగిస్తున్నారు. అధికారుల అండదండలతో కొందరు మట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ మట్టి దందాను సాగిస్తున్నట్లుగా సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీ ప్రాంతంలో యంత్రాల సహాయంతో రాత్రి వేళల్లో ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నప్పటికి సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహారిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. అక్రమంగా మట్టి దోపిడీకే పరిమితం కాకుండా మట్టి దందా వల్ల పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉందని, వన్యప్రాణులకు తీవ్రమైన ప్రాణముప్పును కలిగిస్తున్నాయని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో వన్యప్రాణులు స్వేచ్ఛగా సంచరించాల్సిన ప్రాంతాలలో ఈ యంత్రాల శబ్దం వాటి జీవనస్థితిగతుల భయభ్రాంతులకు గురిచేస్తోంది. దీంతో వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని పలువురు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ఒకవైపు పాకాల అభయారణ్యంలో వన్యప్రాణుల మనుగడ కోసం అధికారులు అనేక చర్యలు చేపడుతుంటే, మరోవైపు కొందరు అక్రమార్కులు సాగిస్తున్న ఈ మట్టి తవ్వకాల వల్ల లక్ష్యానికి గండి పడుతోంది.మట్టి తవ్వకాల కోసం అటవీ ప్రాంతంలో అడ్డు వచ్చిన విలువైన చెట్లను తొలగిస్తూ, మట్టిలో అపారమైన డోలోమైట్ రాయి వంటి విలువైన ఖనిజ సంపదను అక్రమంగా తరలిస్తూ సంపదను పోగేసుకుంటున్నారు. ఈ చర్యలు అడవిలోని సహజ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి. యంత్రాల శబ్దాలకు అడవిలో ఉండాల్సిన వన్యప్రాణులు జనావాసాల వైపు వస్తున్నాయని, దీంతో అవి వేటకు గురయ్యే, భవిష్యత్తులో కొన్ని ప్రాణులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు ఈ అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాకాల అటవీ ప్రాంతాన్ని కాపాడాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాలు కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం కాకుండా మొత్తం పర్యావరణ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తక్షణమే ఈ అక్రమ మట్టి దందాను అరికట్టి, అటవీ సంపదను, వన్యప్రాణులను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

**డిఫెన్స్ డ్రైవింగ్ చేస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు.**

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట (ఏప్రిల్ 16):** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన 'ూతీతీఅజవ ూశ్రీఅజవ' కార్యక్రమం గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ గార్డెన్ లో గురువారం ఆటో, టాక్సీ, టిప్పర్, ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ డ్రైవర్లకు నిర్వహిస్తున్న కంటి పరీక్షలను పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా వయస్సు పెరుగుతున్న కొద్దీ కంటి చూపు మందగించడం, కలర్ బ్లైండ్ వంటి సమస్యలు రావచ్చని, అందువల్ల డ్రైవర్లు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలు సరిగా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గతంలో కంటి పరీక్షలు చేసుకున్న కొంతమందికి కళ్లద్దాలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం కంటి వైద్య పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడంతో పాటు తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. డ్రైవర్లు తప్పనిసరిగా డిఫెన్స్ డ్రైవింగ్ పాటించాలని, వేగ పరిమితులను మించకుండా వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను పాటించాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు, కారులో సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని పేర్కొన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదు, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. అలాగే వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, ప్యూసీ, రిజిస్ట్రేషన్ పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేద,నిరంతరం,పరిశీలించాలని సూచించారు.ఈ శిబిరం ద్వారా 100 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్డీవో రామ్ చందర్, డీఎంహెచ్ఓ జయ చంద్ర మోహన్, ఆర్టీఓ మేఘా గాంధీ, ఆర్టీఓ మెంబర్ పోశాల్ రాజేష్, సీఐ శివశంకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హరి నారాయణ బట్టడ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్లు సునీల్, మల్లిక, సాయి ఆదిత్య,ఎస్సైలు,వెంకటేశ్వర్లు, రాజు, ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య, సిబ్బంది , డ్రైవర్లు పాల్గొన్నారు.

శుక్రవారం, ఏప్రిల్
17, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం



**సూర్యాపేట :** ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే దానిని మరొకరికి కేటాయించడం పట్ల తీవ్ర మనస్తాపానికి గురైన మహిళ జిల్లా ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. మునగాల మండల కేంద్రంలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా ఎస్పీ నరసింహ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మండలంలోని తాడ్వాయి గ్రామాన్ని ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. అయితే తాడ్వాయి గ్రామానికి చెందిన సునీత పేరుతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా మరొకరికి కేటాయించారాని బాధితురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది. ఆమెను హుటాహుటినా కోదాడ ప్రభు త్వాసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు రాజకీయ అండదండలతో సంక్షేమ పథకాలు అందకుండా
చేస్తున్నారని బాధితురాలు వాపోయింది.

# ఆరెంజ్ అలర్ట్ వచ్చే 4 రోజులు చాలా డేంజర్

**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాలను ఎండలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు సెగలు గక్కుతుండటంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. రానున్న మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, పలు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణవ్యాప్తంగా ఎండల తీవ్రత దృష్ట్యా వాతావరణ శాఖ కీలక జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి మరియు హైదరాబాద్ జిల్లాల్లో ఎండలు దంచికొ ట్టనున్నాయి. ఈ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల వరకు నమోదయ్యే ప్రమాదం ఉంది. నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉంది. రానున్న 72 గంటల్లో ఉష్ణోగ్రతలు మరో 2 డిగ్రీల వరకు పెరగవ చ్చు. ఆ ంధ్రప్రదేశ్‌లోనూ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఏకంగా 275 మండలాల్లో 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమో దయ్యాయి. నంద్యాల జిల్లా సంజామలలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయ్యింది. పల్నాడు (44.5), కడప (44.1), మార్కాపురం (44) ప్రాంతాల్లోనూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. రాయలసీమలో రానున్న నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన గాలివానలు ఒకటి రెండు చోట్ల కురిసినా.. వాతావరణం మాత్రం వేడిగానే ఉంటుందని



అధికారులు వెల్లడి ంచారు. జాగ్రత్తలు తప్పనిసరి..తీవ్రమైన ఎండలు, అసౌకర్యమైన వాతావరణం దృష్ట్యా ప్రజలు మధ్యాహ్నం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్న పిల్లల విషయంలో జాగ్రత్త వహించాలని, డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి తగినంత నీరు, పండ్ల రసాలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు

# యువతకు ప్రభుత్వం గుడ్ న్యూస్ కొత్త పథకం, అర్హతలు..మార్గదర్శకాలు

**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యువత కోసం కొత్త పథకం అందుబాటులోకి తీసుకొచ్చింది. భారీ సబ్సిడీతో వారికి ప్రోత్సాహం ఇవ్వాలని డిసైడ్ అయింది. ఇందు కోసం ఈ తాజా ప్రతిపాదన విధి విధా నాలను ఖరారు చేసింది. ఇప్పటికే యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా.. వచ్చే వా రం నుంచి లబ్ధిదారులను ఎంపిక చేయనుంది. దీని ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కార్యాచరణ ఖరారు చేసింది.
తెలంగాణ ప్రభుత్వం యువత కోసం మరో పథకం అమలు చేస్తోంది. ఎస్సీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఆర్థిక సాయం అందిస్తోంది. భాగంగా ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రంగంలోకి అడుగుపెట్టాలనుకునే యువతకు ప్రోత్సాహం అందించేందుకు నిర్ణయించింది. అందులో భాగంగా యువతకు ఎలక్ట్రిక్ వాహనాలను తక్కువ ధరకే అందించనుంది. భారీ సబ్సిడీతో ఈవీ వెహికల్స్‌ను అందించాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం ఇప్పటికే యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా.. వచ్చే వారం నుంచి లబ్ధిదారులను ఎంపిక చేయనుంది. ప్రభుత్వ మార్గదర్శకాల మేరక అర్హులైనవారికి



వెహికల్స్‌ను పంపిణీ చేసేందుకు సిద్ధమవుతోంది. ముందుగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈ పథకం అమలు చేయనున్నారు. అందులో భాగంగా దాదాపు 10 వేల మంది తొలిగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం మార్గదర్శకాలు
కాగా, ప్రభుత్వం ఈ పథకం కోసం రూ.219 కోట్ల ఖర్చు చేయనుంది. ఈ వెహికల్స్ ద్వారా లాజిస్టిక్స్, ఈ-కామర్స్, డెలివరీ
రంగాల్లో యువత రాణించవచ్చు.

## తెలంగాణను పాకిస్తాన్ లా విడదీశారు.. లోక్ సభలో బీజేపీ ఎంపీ తేజస్వీ షాకింగ్..



**హైదరాబాద్ :**లోక్ సభతో పాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సీట్ల పెంపు కోసం కేంద్రం ఇవాళ లోక్ సభలో నియోజక వర్గాల పునర్విభజన బిల్లును ప్రవేశపెట్టింది. దక్షిణాది రాష్ట్రాలకు ఈ బిల్లుతో అన్యాయం జరుగుతుందన్న ఆందోళనల్ని లోక్ సభలో జరిగిన చర్చలో తోసిపుచ్చిన కేంద్రం.. ఎవరికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చే ప్రయత్నాలు చేస్తోంది. ఇలాంటి సమయంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలం గాణపై అనుచిత వ్యాఖ్య లు చేశారు. కాంగ్రెస్ పార్టీని తిట్టే క్రమంలో ఆయన తెలంగాణ ప్ర స్తావన తెచ్చారు. గతంలో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను విడతీసిన తీరు దారుణంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో భారత్ నుంచి పాకిస్తాన్ ను ఎలా అశాస్త్రీయంగా విడతీశారో అలాగే తెలంగాణను కూడా విడదీశారని కాంగ్రెస్ పార్టీపై తేజస్వీ సూర్య వ్యాఖ్యలు చేశారు. ఈ విభజనలో కనీస శాస్త్రీయ ప్రమాణాలు పాటించలేదన్నారు. కాబట్టి బ్రిటిష్ వారు చేసిన దేశ విభజన కంటే కాంగ్రెస్ చేసిన ఏపీ విభజన దారుణంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాల్ని, భవిష్యత్తును రాష్ట్ర విభజన సందర్భంగా అస్సలు పట్టించుకోలేదనిఆరోపించారు.

## ఉద్దేశపూర్వకంగానే.. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ దాడి: నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 16:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్-భారత్ విభజనతో పోల్చడం దుర్మార్గమని విమర్శించారు. భారత రాజ్యాంగానికి లోబడి, పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాటం ఫలితంగా తెలంగాణ సాక్షాత్కరించిందని మాజీ మంత్రి చెప్పుకొ చ్చారు. మిడిమిడి జ్ఞానం, అవగాహన లోపంతో బీజేపీ ఎంపీలు తెలంగాణ ఏర్పాటు మీద అవాకులు చెవాకులు పేలుతున్నారని మాజీ మంత్రి



ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ దాడి చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు.. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ విభజన విషయంలో చేసిన వ్యాఖ్యలకు డిమాండ్ చేశారు.

# బీసీలు చట్టసభల్లో ఉన్నపుడే వారికి న్యాయం జరుగుతుంది: శ్రీనివాస్ గౌడ్


**ఢిల్లీ, ఏప్రిల్ 16:** తెలంగాణలో నిర్వహించిన కుల గణన గణాంకాలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. బీసీల అసలు జనాభాను ఉద్దేశపూర్వకంగా తగ్గించి చూపిస్తున్నారని ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 61 శాతం వరకు ఉన్న బీసీ జనాభాను తక్కువగా చూపిస్తూ వాస్తవాలను వక్రీకరించారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ను ఇప్పటివరకు అమలు



చేయలేదని, కులాల వారీగా ఇచ్చిన హామీలు కూడా నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. బీసీలకు తగిన రిజర్వేషన్లు, నామినేటెడ్ పోస్టులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా కేవలం పదవులు ఇస్తున్నామంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీ కుటుంబాల వివరాలు సరిగ్గా సేకరించలేదనే కారణంతోనే తెలంగాణలో కుల గణన వివరాలు బయటపెట్టారని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ గణాంకాలు వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించడం లేదని స్పష్టం చేశారు. బీసీలకు న్యాయం జరగాలంటే ముందుగా కామారెడ్డి డిక్లరేషన్‌ను పూర్తిగా అమలు చేయాల్సిందేనని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బీసీలకు అన్యాయం చేస్తున్నాయని ఆరో పించారు. చట్టసభల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని, బీసీలు చట్టసభల్లో ప్రాతినిధ్యం పొందినప్పుడే వారికి న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో 56 శాతం పైగా ఉన్న బీసీ జనాభాకు తగిన రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అమలు కోరారు.

# తోటి కోడలి కొడుకుపై మామ ప్రేమ.. అక్కసుతో చిన్నారికి యాసిడ్ తాగించిన పిన్ని

**మేడ్చల్ జిల్లా :** మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌లో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తన కుమారుడిని తాత పట్టించుకోవడం లేదన్న కోపంతో.. తోడికోడలి నాలుగేళ్ల కుమారుడిని చంపేందుకు పిన్ని కుట్ర చేసింది. ఎవరూ లేని సమయం చూసి జ్యూస్ అని చెప్పి చిన్నారికి యాసిడ్ తాగించింది. తీవ్ర అస్వస్థతతో బాలుడు ఆసుపత్రి పాలవగా.. బాలుడి తల్లి ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. ప్రస్తుతం చిన్నారి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రేమ, ఆత్మీయతలు ఈర్ష్యగా మారితే ఎంతటి దారుణాలకైనా దారితీస్తాయనేందుకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో జరిగిన ఈ ఘటనే నిదర్శనం. తన బిడ్డ కంటే తోడికోడలి బిడ్డపై ఇంట్లో అందరూ ఎక్కువ ప్రేమ చూపిస్తున్నారన్న అక్కసుతో ఒక మహిళ నాలుగేళ్ల చిన్నారి ప్రాణాల మీదకు తెచ్చింది. జ్యూస్ అని చెప్పి చిన్నారికి యాసిడ్ తాగించింది. దీంతో చిన్నారి ఆసుపత్రి పాలయ్యాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ శ్రీనివాస కాలనీకి చెందిన పర్వతం సతీష్ కుమార్, అంజమ్మ దంపతులకు నాగరాజు, జగదీష్ అనే ఇద్దరు కుమారులు. వీరికి కూడా వివాహాలు కాగా.. వారందరూ ఒకే ఇంట్లో ఉమ్మడి కుటుంబంగా ఉంటున్నారు. పెద్ద కుమారుడు నాగరాజుకు నాలుగేళ్ల కుమా



రుడు ఉన్నాడు. అయితే ఇంట్లో తాత సతీష్ కుమార్ పెద్ద కుమారుడి కొడుకుపైనే ఎక్కువ ప్రేమ చూపిస్తున్నాడని తన కుమారుడిని పట్టించుకోవడం లేదని చిన్న కోడలు మంజుల మనసులో కక్ష పెంచుకుంది. ఈ క్రమంలోనే ఇటీవల తాత తన చేతిపై పెద్ద కుమారుడి కొడుకు పేరును పచ్చబొట్టుగా వేయిం చుకోవడంతో ఆమె ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈర్ష్యతో మనసులోనే రగిలిపోయింది. చిన్నారిని చంపేయాలని డిసైడ్ అయింది. గతంలో ఒకసారి బాలుడి నోరు, ముక్కు మూసి ఊపిరి ఆడకుండా చేసేందుకు ప్రయత్నించగా.. చిన్నారి తల్లి చూసి ప్రశ్నించింది. దీంతో సరదాగా ఆడుకుంటున్నామని చెప్పి తప్పించుకుంది. మరోసారి ఇంటి పై అంతస్తుకు తీసుకెళ్లి రెయిలింగ్ గోడపై కూర్చోబెట్టి కిందకు నెట్టేందుకు ప్రయత్నించింది. తాత గమనించి చిన్నకోడలిని మందలించటంతో కిందకు తీసుకొచ్చింది.

## రేవంత్ ట్రాప్‌లో సౌత్ ప్రజలు పడరు: రాంచందర్ రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 16:** కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు( ఆరోపించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యా నించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు. రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మం డిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లా డుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మా టలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు
రాంచందర్ రావు పేర్కొన్నారు.

## 15 ఏళ్ల క్రితం పెళ్లి, ఇద్దరు ఆడ పిల్లలు కూడా.. ప్రియుడి మోజులో భర్తను చంపించిన భార్య, రూ.5 లక్షల సుపారీ



**హైదరాబాద్ :**ప్రియుడి మోజులో పడిన ఓ మహిళ.. తన సంసారాన్ని తానే బుగ్గి పాలు చేసుకుంది. పె ళ్లైన 15 ఏళ్ల తర్వాత ఇద్దరు కుమారులు ఉన్న తర్వాత.. ప్రియుడి కోసం తన భర్తను సుపారీ ఇచ్చి మరీ చంపించింది. అయితే భర్త శవం కూడా దొరకకుండా ఉండేందుకు పెట్రోల్ పోసి మరీ తగలబెట్టారు. భర్త చనిపోయిన తర్వాత తనకేమీ తెలియనట్లు నటించిన భార్య.. పోలీసులకు అనుమానం రావడంతో విచారణ జరపగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధాల కారణంగా.. ఎన్నో కుటుంబాలు ఛిద్రం అవుతున్న ఘటనలు నిత్యం వెలుగులోకి వస్తున్నప్పటికీ.. కొంత మంది మాత్రం మారడం లేదు. ఇటీవలి కాల ంలో పెళ్లి అయి.. పిల్లలు ఉన్న తర్వాత కూడా ఆడ, మగ అని తేడా లేకుండా.. వివాహేతర సంబంధాలు పెట్టుకుని.. వారి బంధానికి అడ్డుగా ఉన్నారని.. అతి దారుణంగా జీవిత భాగస్వాములను చంపేస్తున్న సంఘటనలు పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# హైదరాబాద్‌కు మరో గ్లోబల్ కంపెనీ.. ఎల్‌పీఎల్ ఫైనాన్షియల్ భారీ పెట్టుబడి.. 1500 మందికి ఉపాధి

**హైదరాబాద్ :**అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్చ్యూన్ 500 సంస్థ 'ఎల్‌పీఎల్ ఫైనాన్షియల్' తన మొట్టమొదటి అంతర్జాతీయ కేపబిలిటీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించింది. సుమారు 3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా రానున్న రోజుల్లో 1500 మంది టెకీలను నియమించుకోనుంది. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఈ సెంటర్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే 450కి పైగా జీసీసీలు ఉండగా.. ఎల్‌పీఎల్ రాకతో నగరం గ్లోబల్ ఫైనాన్షియల్ హబ్‌గా మరింత బలోపేతం కానుంది .హైదరాబాద్ మహా నగరం గ్లోబల్ టెక్నాలజీ,




ఫైనాన్షియల్ సర్వీసెస్ హబ్‌గా మరో ఘనతను సాధించింది. ఎల్‌పీఎల్ ఫైనాన్షియల్ సంస్థ అమెరికా వెలుపల తన మొట్టమొదటి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హైదరాబాద్‌లో ప్రారంభించింది. అత్యాధునిక సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆపరేషన్లను బలోపేతం చేసే లక్ష్యంతో ఈ సంస్థ నగరంలో భారీగా పెట్టుబడి పెడుతోంది. నగరంలోని ఫైనానిషియల్ డిస్ట్రిక్ట్‌లో ఐదు అంతస్తుల్లో సుమారు 3 లక్షల చదరపు అడుగుల స్థలంలో ఎల్‌పీఎల్ ఫైనాన్షియల్ సంస్థ కార్యాలయాన్ని ఓపెన్ చేసింది. రానున్న కొన్ని రోజుల్లో ఈ కేంద్రం ద్వారా 1500 మందికి పైగా నిపుణులను నియమించుకోవాలని సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ.. 2027 ప్రారంభం నాటికి తన శాశ్వత కార్యాలయంలోకి మారనుంది. ఈ ఏడాది చివరి నాటికి 680 నుండి 700 మంది ఉద్యోగులను భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు.. హైదరాబాద్ ప్రస్తుతం సుమారు 450 జీసీసీలకు నిలయంగా మారిందని చెప్పారు. ఇవి 1.3 లక్షల అత్యున్నత స్థాయి సాంకేతిక ఉద్యోగాలను సృష్టించాయని పేర్కొన్నారు. కేవలం గత ఏడాది కాలంలోనే 80 కొత్త జీసీసీలు నగరానికి రావడం విశేషమని ఆయన వెల్లడించారు. ఎల్‌పీఎల్ ఫైనాన్షియల్ వంటి ఫార్చ్యూన్ 500 సంస్థ రాకతో హైదరాబాద్ స్థానం ప్రపంచ ఆర్థిక సేవల రంగంలో మంత్రి కొనియాడారు.

శుక్రవారం, ఏప్రిల్ 17, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ఏపీ తర్వాతి ముఖ్యమంత్రి నారా లోకేష్, ఆయన కంటే అర్హులు ఎవరు.. పిఠాపురం వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

**పిఠాపురం** :పిఠాపురం వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్‌లో ఏపీకి కాబోయే సీఎం నారా లోకేష్ అంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సీఎం పదవికి అర్హుడైన నేత లోకేష్ కంటే ఎవరు ఉన్నారని ప్రశ్నించారు. గత ఎన్నికల ముందు యువగళం పాదయాత్రతో అధికారానికి దూరంగా ఉన్న టీడీపీని.. మళ్లీ లోకేష్ నిలబెట్టారని కొనియాడారు. టీడీపీ అధి కారంలోకి రావడానికి లోకేష్ పోషించిన పాత్ర వెలకట్టలేనిదని ప్రశంసలు గుప్పించారు. తెలు గుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ ను ఇటీవలె పార్టీ అధిష్ఠానం నియమించిన సం గతి తెలిసిందే. ఈ సందర్భంగా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తర్వాతి ముఖ్యమంత్రి నారా లోకేష్ అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. ఏపీకి భవిష్యత్తులో సీఎం కావడానికి అన్ని విధాలా నారా లోకేష్ అర్హుడని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరో హించేందుకు నారా లోకేష్ కంటే.. అర్హుడైన మరో నాయకుడు రాష్ట్రంలో ఎవరు ఉన్నా రంటూ పిఠాపురం వర్మ .. ఎదురు ప్రశ్ని ంచారు. 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కుప్పం నియోజకవర్గం నుంచి ఇచ్ఛాపురం నియోజకవర్గం యువగళం పేరుతో పాద యాత్రను నిర్వహించిన నారా లోకేష్.. వందల కిలోమీటర్లు పర్యటించి.. కుప్ప కూలి పోయిన స్థితిలో ఉన్న తెలుగు దేశం పార్టీని మళ్లీ నిలబెట్టి.. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి తీసుకురావడంలో వెలకట్టలేని పాత్రను పోష ించారని నారా లోకేష్‌ను వర్మ ఆకా శా నికెత్తారు. అదే సమయంలో పార్టీ కార్యకర్తల యోగక్షేమాలు చూసుకోవడంలో కూడా నారా లోకేష్ ముందుంటారని వర్మ గుర్తు చేశారు.



కేవలం రాజకీయాలు మాత్రమే కాకుండా.. తెలుగు దేశం పార్టీ కోసం ప్రాణాలు అర్పించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండేందుకు.. వారిని ఆదుకునేందుకు కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. టీడీపీ కార్యకర్తలకు అండగా నిలిచిన గొప్ప నాయకుడు నారా లోకేష్ అని వర్మ ప్రశంసల జల్లు కురిపించారు. అయితే ఇప్పుడు వర్మ చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని తెలుగు తమ్ముళ్లు డిమాండ్ చేస్తుండగా.. కాబోయే ముఖ్యమంత్రి అంటూ ప్రచా రం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏకంగా బహిరంగంగానే వర్మ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరి ంచుకుంది. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్‌ను ఉద్దే శించి.. వర్మ కావాలనే ఇలాంటి వ్యా ఖ్యలు చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు అను మానాలు వ్యక్తం చేస్తు న్నారు. కూటమిలో లోకేష్ ప్రాధాన్యతను పె ంచేందుకే వర్మ ఈ వ్యాఖ్యలు చేశారని పేర్కొం టున్నారు. ఇక ఇప్పటికే పిఠాపురం నియో జకవర్గంలో జనసేనకు, వర్మ అనుచరులకు మధ్య ఎప్పుడూ జరుగుతోంది.

# సోగ్గా చొక్కాలు వేసుకుని తిరిగితే పదవులు రావు : ఏపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు** : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో దాదాపు రూ.650 కోట్లతో భారీ ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. మనుమసిద్ధి నగర్‌లో రూ.2 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోటంరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రగతిపై తన ప్రణాళికను వివరించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి సహకారంతోనే జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కోటంరెడ్డి అన్నారు. ఇప్పటికే కొన్ని పనులు పూర్తికాగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తలకు కూడా ఉన్నత పదవులు దక్కుతాయని పేరొ ్కన్నారు. ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండానే, పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి చంద్రబాబు, లోకేశ్ నేరుగా పదవులు ఇస్తున్నారని చెప్పారు. నాయకులు ఎప్పుడూ ప్రజల మధ్య ఉండి పనిచేయాలని కోటంరెడ్డి హితవు పలికారు. చెమట కారేలా కష్టం చేస్తేనే గుర్తి ంపు ఉం టుందని అన్నారు. కేవలం ఎమ్మెల్యే తమ్ముడిననో లేక సోగ్గా చొక్కాలు వేసుకుని తిరిగితేనో పదవులు రావని ఆయన సొంత పార్టీ నేతలకు సూచనలు చేశారు. కార్య క్రమంలో టీడీపీ నేత గిరిధర్ రెడ్డితో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌ది రాక్షస మనస్తత్వం : మంత్రి నారా లోకేష్ ఆగ్రహం



**అమరావతి** : ఏపీ మంత్రి నారా లోకేష్ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీరుపై మండి పడ్డారు. నిన్న వైఎస్ జగన్ నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీ లించి అక్కడి మత్స్యకారులతో మాట్లా డారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయదలుచుకున్న ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీని తొలగిస్తామని వ్యాఖ్య నించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ఈ వ్యాఖ్యలపై ట్విటర్ వేదిక ద్వారా స్పందించారు. దేశ రక్షణకు అధునాతన బోట్లు తయారు చేసే కంపెనీ రాష్ట్రానికి వస్తే స్వాగతి ంచాల్సింది పోయి, తరిమేస్తానని హెచ్చ రించడం శోచనీ యమని, జగన్‌ది రాక్షస మన స్తత్వమని ఆరోపి ంచారు. తల్లిని తరిమేశారు. చెల్లిని గెంటేశారు. దైవం అంటే భక్తి లేదు. దేశం అంటే జగన్ కు ద్వేషమని విమర్శి ంచారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటారని, ఉద్యోగాలు వస్తాయంటే ఉసూ రుమంటూ ఏడుస్తున్నారని ఆరోపిం చారు. నిలువెల్లా స్వార్థం, మనసంతా విధ్వం సంతో రప్పా రప్పా నరుకుతాం. అమరావతిని మార్చేస్తాం. కట్టినవన్నీ కూల్చేస్తాం. కంపె నీలన్నీ వెళ్లగొడ తామంటూ దుర్మార్గ పనులకు పాల్ప డుతున్నాడని విరుచుకు పడ్డారు. మత్స్యకారుల పిల్లలకు మెరుగైన వెయ్యికి పైగా ఉద్యోగాలు వస్తాయంటే, ఆనందించాల్సింది పోయి, అడ్డు సైకోయిజమేనని అభివర్ణించారు.

# విశాఖ: లాడ్జిలో యువతి డెత్ మిస్టరీ.. ఆ రాత్రి బర్త్ డే పార్టీలో ఫ్రెండ్స్ మధ్య ఏం జరిగింది

**విశాఖపట్నం**:విశాఖపట్నంలో సంచలనం రేపిన యువతి డెత్ మిస్టరీ వీడింది. బర్త్ డే పార్టీ కోసం లాడ్జికి వెళ్లిన యువతి గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసు కోవడం కలకలం రేపింది. ఆమెది ఆత్మహత్యని స్నేహితులు చెబితే.. తల్లి మాత్రం హత్య అని ఆరోపించారు. పోలీసులు రంగంలోకి దిగి ఆరా తీస్తే యువతి ఆత్మహత్య చేసుకున్నట్లు తేలింది. ఆ రోజు రాత్రి ఏం జరిగింది? యువతి ఎందుకు ఆత్మహత్య చేసుకుంది విశాఖ పట్న ంలోని ఓ లాడ్జిలో యువతి మరణం కలకం రేపింది. ఫ్రెండ్స్ అంతా కలిసి బర్త్ డే పార్టీకి వెళ్లడం.. హోటల్‌లో రూమ్స్ బుక్ చేసుకుని ఎం జాయ్ చేయడం.. ఇంతలో వారిలో ఓ యువతి



ఫ్యాన్‌కు ఉరి వేసుకోవడంతో ఎన్నో అనుమానాలు మొదలయ్యాయి. యువతిని స్నేహితులు కొట్టి చంపారని తల్లి ఆరోపిస్తే.. స్నేహితులు ఆమెపై దాడి చేయడంతో అవ మానంగా భావించి ఆత్మహత్య చేసుకున్నట్లు భిన్న వాదనలు వినిపించాయి. పోలీసులు రంగంలోకి దిగి ఆరా తీస్తే.. స్నేహితులు దాడి చేయడంతోనే అవమానంగా భావించి యువతి ఆత్మహత్య చేసుకున్నట్లు తేలింది. పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యులు చెబుతున్న వివరాలు ఇలా ఉన్నాం ు. విశాఖపట్నానికి చెం దిన సాయికిరణ్, యశ్వంత్, లక్ష్మీ సౌజన్య, శాంతికుమారి, సాయికుమార్, సాయికిరణ్, మణిలు స్నేహి తులు. ఈ ఫ్రెండ్స్‌లో ఒకరి బర్త్ డే ఉందని పార్టీ చేసుకోవాలనుకున్నారు.. ఈ నెల 14న డే విశాలాక్షినగర్‌లోని బి-స్క్వేర్ లాడ్జిలో రెండు రూమ్‌లు అద్దెకు తీసుకున్నారు. స్నేహి తులంతా కలిసి మద్యం సేవించారు.. అయితే వారిలో శాంతికుమారి, సాయికిరణ్ మధ్య గొడవ మొదలైంది. తనకు వేరొకరితో సంబంధం ఉన్నట్లు శాంతికుమారి తప్పుడు ప్ర చారం చేస్తోందని సాయికిరణ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. శాంతికుమారి మాత్రం తాను ఎవరితో ఏం చెప్పలేదని చెప్పుకొచ్చింది.. ఆ తర్వాత కూ డా వారి మధ్య వాగ్వాదం జరిగింది. ఆ కో పంతో సాయికిరణ్, మరో ఇద్దరు కలిసి శాంతికుమారిపై దాడి చేశారు. శాంతికుమారి స్నేహితులు తనపై దాడి చేయడాన్ని అవ మానంగా భావించింది.. వెంటనే గదిలోకి వెళ్లి తలుపు వేసుకుని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ప్రా ణాలు తీసుకుంది. శాంతికుమార్ డోర్ తీయ కపోవడంతో స్నేహితులకు అనుమానం వచ్చిం ది. వెంటనే కనిపించింది.

# ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు, ఆ నిధులు విడుదల



**అమరావతి** :ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అంది ంచింది. సుదీర్ఘ కాలంగా వేచి చూస్తున్న ఉద్యో గుల నిరీక్షణ ఫలించింది. ఆర్టీసీలో పని చేసే ఉద్యోగులకు స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీం కింద నిధులను తిరిగి చెల్లించింది. సభ్యులై పొదుపు చేసిన ఉద్యోగుల డబ్బును వాపస్ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులను విడుదల చేసింది. దీని ద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగులకు ప్రయోజనం దక్కనుంది. ఆర్టీసీ ఉద్యోగుల కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్ఆర్‌బీఎస్ సభ్యులై పొదుపు చేసిన ఆర్టీసీ ఉద్యోగుల డబ్బు వాపస్ చేయాలని నిర్ణయం తీసుకుంది. 2030 మే నెల వరకు రిటైర్డ్ అయ్యే ఉద్యోగులుకు చెల్లింపులు చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా 8450 మంది ఆర్టీసీ ఉద్యోగులకు రూ. 75 కోట్లును ప్రభుత్వం విడుదల చేసింది. రిటైర్మెంట్ తర్వాత పింఛన్ కోసం ా=దీూ ను ఏర్పాటు చేసుకున్న ఆర్టీసీ ఉద్యోగులు నెల నెలా కొంత మొత్తాన్ని పొదుపు చేసుకుంటూ వచ్చారు. కాగా.. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం అయిన తరువాత ఈ విధానం నాటి ప్రభుత్వం రద్దు చేసింది. అయితే, తాము పొదుపు చేసిన మొత్తం తిరిగి ఇవ్వాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పుడు ఈ మేరకు తాజాగా నిర్ణయం తీసుకొని.. నిధులు విడుదల చేసింది. ఇక, ఆర్టీసీలో ఖాళీల భర్తీ పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. వివిధ విభాగాల్లో 7,673 పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరేందుకు ప్రభుత్వానికి ఆర్టీసీ ప్రతిపాదనలు చేసింది. ఈ మేరకు అన్ని శాఖల ఖాళీలతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని రవాణ మంత్రి సూచించారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ప్రాధాన్యత క్రమంలో పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయిం చారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2020లో ఆర్టీసీలో 51,488 మంది ఉద్యోగులు ఉండగా ప్రస్తుతం 44,131 మంది కొనసాగుతున్నారు. ఇక, వచ్చే మూడేళ్లలో చేయనున్నారు.

# తప్పుడు లెక్క చెబితే భారీగా ఫైన్.. అడ్డుకుంటే జైలుకే




**అమరావతి** :దేశ భవిష్యత్తును, ప్రభుత్వ పథకాలను నిర్ణయించే అత్యంత కీలకమైన 'భారత జనగణన-2027' ప్రక్రియ ఆంధ్ర పదేశ్‌లో గురువారం నుంచి అధికారికంగా ప్రారం భమై ంది. మొదటి దశలో భాగంగా ఇళ్ల గణన, గృహ వసతుల లెక్కింపు చేపట్టారు. ఈ నేప థ్యంలో ఏపీ జనగణన కార్యకలాపాల సంచాలకుడు జె.నివాస్ సచివాలయంలో కీలక వివరాలను వెల్లడించారు. ఈసారి గణన ప్రక్రియను పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో నిర్వహిస్తుండటంతో పాటు ప్రజలకు అనేక వెసులుబాట్లు కల్పించారు. మొదటి దశ ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2026 వరకు కొనసా గుతుంది. ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికీ వచ్చి మొత్తం 33 రకాల ప్రశ్నలు వేస్తారు. ఇంటి పైకప్పు, గోడలు, నేల ఏ మెటీరియల్‌తో నిర్మించారు? ఇంట్లో గదుల సంఖ్య ఎంత? ఎంతమంది సభ్యులు ఉంటు న్నారు? వాహనాలు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతులు ఎలా ఉన్నాయి? వంటి వివ రాలను సేకరిస్తారు. ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఈ డేటానే ప్రాతిపదిక కానుంది. ఈసారి జనగణనలో ప్రజలకు ఉన్న అతిపెద్ద అనుమానం ఆధార్ లింకేజీ. అయితే, అధికారులు స్పష్టమైన క్లారిటీ ఇచ్చారు. ఈ ప్రక్రియకు ఆధార్ నంబరుతో పనిలేదు. మీ ఆధార్ కార్డులో ఏ అడ్రస్ ఉన్నా సరే.. ప్రస్తుతం మీరు ఎక్కడ నివసిస్తున్నారో ఆ వివరాలనే నమోదు చేస్తారు. అధికారులు ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డులు అడగబోరు, కేవలం మీరు చెప్పే వివరాలనే ప్రామాణికంగా తీసుకుంటారు. జనగణన విధులకు ఆటంకం కలిగిస్తే ప్రభుత్వం సీరియస్ చర్యలకు సిద్ధమైంది. తప్పుడు సమాచారం: కావాలని తప్పుడు వివరాలు ఇస్తే రూ.1,000 జరిమానా విధిస్తారు. అధికారులను అడ్డుకుంటే: ఎన్యు మరేటర్ల విధులకు ఆటంకం కలిగించినా, ఇళ్లౌ పై నంబర్లు వేయనివ్వకపోయినా క్రిమినల్ కేసులు నమోదు చేసి, 3 ఏళ్ల ఉంది.

# డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు పై వైసీపీ బిగ్ ట్విస్ట్, వాట్ నెక్ట్స్

**అమరావతి** :ఇప్పుడు దేశం మొత్తం పార్లమెంట్ వైపు చూస్తోంది. రాజకీయంగా కొత్త స్వరూపం ఇచ్చేందుకు కేంద్రం కీలక బిల్లులను ప్రవేశ పెట్టింది. మహిళా బిల్లుతో పాటుగా నియో జకవర్గాల పునర్విభజన పైన చర్చ సాగుతోంది. మహిళా బిల్లుకు మద్దతిస్తున్న కాంగ్రెస్ కూటమి డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తోంది. దీంతో.. తటస్థ పార్టీల మద్దతు బీజేపీకి అవసరంగా మారింది. అనేక సందర్భాల్లో ఎన్డీఏకు మద్దతు ఇస్తూ వస్తున్న వైసీపీ ఇప్పుడు డీలిమిటేషన్ బిల్లులో తమ స్టాండ్ ఏంటో తేల్చి చెప్పింది. ఇది ఇప్పుడు రాజకీయంగా ఆసక్తి కరంగా మారుతోంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కేంద్రం కీలక బిల్లులను ప్రవేశ పెట్టింది. మహిళా రిజర్వేషన్లతో పాటుగా డీలిమిటేషన్ కు సంబంధించిన బిల్లును సభ ముందు ఉంచింది. విపక్ష సభ్యులు దక్షిణాది రాష్ట్రాలకు ఈ తరహా



డీ లిమిటేషన్ తో అన్యాయం జరుగుతుందని వాదిస్తున్నారు. కాగా, బీజేపీ నేతలు ఎవరికీ నష్టం జరగదని.. ప్రతీ రాష్ట్రంలో 50 శాతం మేర సీట్లు పెరుగుతాయని చెబుతున్నారు. కాగా.. ప్రస్తుతం పార్లమెంట్ లో ఈ బిల్లు పాస్ కావాలంటే ఎన్డీఏకు ఉన్న బలం.. విపక్షాల సభ్యుల సంఖ్య చూసిన తరువాత ఇంకా 69 సభ్యుల మద్దతు అవసరం ఉంటుంది. ఇందు కోసం వైసీపీ సహా తటస్థ పార్టీలతో బీజేపీ టచ్ లోకి వెళ్లింది. కాగా, వైసీపీ డీలిమిటేషన్ బిల్లు ఆమోదం వేళ బిగ్ ట్విస్ట్ ఇచ్చింది. బిల్లు ఆమోదం వేళ కొత్త కండీషన్లు పెడుతోంది. వైసీపీ మద్దతు ఇస్తూనే.. స్పష్టత కోసం డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు పై వైసీపీ లోక్ సభా పక్ష నేత మిథున్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. ఏపీకి ఒక్క సీటు తగ్గినా డీలిమిటేషన్ కు వైసీపీ సపోర్ట్ చేయదని తేల్చి చెప్పారు. మాజీ సీఎం జగన్ తొలి నుంచి మహిళా పక్షపాతిగా నిలిచారని చెప్పుకొచ్చారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నామినేటెడ్ పోస్టులు.. స్థానిక సంస్థల్లోనూ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసారని గుర్తు చేసారు. నామినేటెడ్ వర్క్స్ లోనూ మహిళలకు 50 శాతం అప్పగించారని చెప్పారు. కేంద్రం జనాభా లెక్కలతోఇచ్చిందని చెప్పుకొచ్చారు.

# నరసాపురం-తిరుపతి కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్.. షెడ్యూల్, హాల్ట్ లు ఇవే..

**అమరావతి** :నరసాపురం, తిరుపతి మధ్య కొత్తగా వారానికోసారి నడిచేలా ఎక్స్ ప్రెస్ రైలు నడిపేందుకు రైల్వేశాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు నరసాపురం-తిరుపతి స్టేషన్ల మధ్య కొత్త వీక్లీ ఎక్స్ ప్రెస్ కు సంబంధించిన ప్రారంభ తేదీ, షెడ్యూల్, స్టాప్ లు, ఇతర వివరాలను రైల్వేశాఖ విడుదల చేసింది. ఈ రైలు వల్ల గోదావరి జిల్లాలకూ, తిరుపతికీ మధ్య రాకపోకలు సాగించే భక్తులకు ఎక్కువగా ప్రయోజనం కలగబోతోంది. నరసాపురం నుంచి తిరుపతికి వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు నంబర్



17428 ప్రతీ సోమవారం అందుబాటులో ఉంటుంది. ఈ రైలు సోమవారం మధ్యాహ్నం 3.50కి నరసాపురంలో బయలుదేరి పాలకొల్లు, భీమవరం, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట మీదుగా మంగళవారం తెల్లవారు జామున 3.40కి తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు ఏప్రిల్ 27న ప్రారంభం కానుంది. అలాగే తిరుపతి నుంచి వీక్లీ ఎక్స్ ప్రెస్ నంబర్ 17427 ఆదివారం రాత్రి 10.20కి నరసాపురానికి బయలుదేరుతుంది. అక్కడి నుంచి రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, 9.30కి చేరుకుంటుంది.

# కర్నూలు రోడ్డు ప్రమాదంపై ఏపీ మంత్రుల దిగ్భ్రాంతి

**అమరావతి** : కర్నూలు రోడ్డు ప్రమాదంపై ఏపీ మంత్రులు భరత్, జనార్ధన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దైవ దర్శనానికి మంత్రాలయం వస్తూ ఎనిమిది మంది మృతి చెందడం బాధాకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశారు. కాగా, ఏపీలో మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బొలెరో, లారీ ఢీ కొన్న ఘటనలో ఎనిమిది మంది దుర్మరణం చెందారు. మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వ దవాఖానకు తరలి ంచారు. ఈ విషాదకర సంఘటన కర్నూలుజిల్లాలోని మంత్రాలయం మండలం చిలకడోన వద్ద జరిగింది. మృతులు కర్నా టకలోని చిక్‌మంగళూరుకు చెందిన వారిగా గుర్తించారు. కర్నాటక నుంచి మంత్రాలయం దైవ దర్శనానికి వస్తుండగా ప్రమాదం




జరగింది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచరమిచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్ట్ నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఓ బాలిక ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విశాఖపట్నంలో కొత్తగా ఫ్లై ఓవర్.. అలైన్‌మెంట్ ఫైనల్, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ట్రాఫిక్ ఫ్రీ జర్నీ

**విశాఖపట్నం** :భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ త్వరలోనే అందుబాటులోకి రానుంది.. అన్నీ కుదిరితే జులై, లేని పక్షంలో ఆగస్టు నెలలో ప్రారంభించే అవకాశం ఉంది. ఈ విమా నాశ్రయం అందుబాటులోకి వస్తే విశాఖ పట్నంలో ప్రస్తుతం ఉన్న ఎయిర్‌పోర్ట్‌ను నేవీకి అప్పగించనున్నారు. అప్పుడు విశ ఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రా పోకలు పెరుగుతాయి. అయితే ఆనందపురం దగ్గర ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతుండటంతో కొత్తగా ఫ్లై ఓవర్ ప్లాన్ చేశారు.. అలైన్‌మెంట్ ఫైనల్ చేసి డీపీఆర్ కోసం పంపారు. విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. విశా ఖపట్నం నుంచి భోగాపురం విమానాశ్రయానికి వెళ్లేవారికి కీలకమైన ఆనందపురం జంక్షన్ దగ్గర ట్రాఫిక్ సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ క్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని గ్రహించి ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెట్టే దిశగా ఆలోచన చేశారు. ఆనందపురం జంక్షన్ మీదుగా.. విశాఖపట్నం నుంచి అనకాపల్లి వైపు వెళ్లే వాహనాలు.. అటు భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే వాహనాలు సాఫీగా వెళ్లేలా కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చారు. ఆనందపురం జంక్షన్ దగ్గర భోగాపురం వైపు వెళ్లేలా కొత్తగా ఓ ఫ్లైఓవర్‌ను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం వచ్చిన సమయంలో కొత్త ఫ్లై ఓవర్ గురించి ప్రస్తావించారు. ఈ ప్రతిపాదనలకు సీఎం ఓకే



చెప్పడంతో అధికారులు ఈ ఫ్లై ఓవర్‌కు సంబంధించి అలైన్‌మెంట్ ఖరారు చేశారు. 45 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేసి.. ఆమోదం రాగానే పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. ఇటీవల ఆనందపురం జంక్షన్, కూరగాయల మార్కెట్, పూల మార్కెట్‌లను ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు.. ప్రస్తుతం ఆనందపురం జంక్షన్ దగ్గర ఉన్న మార్కెట్‌ను మరోచోటికి తరలించాలని ఆలోచన చేస్తున్నారు. ఈ మార్కెట్‌ను తరలిస్తే.. రాబోయే రోజుల్లో ఆనందపురం జంక్షన్ దగ్గర భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉంటుందని భావిస్తున్నారు. ఈ అంశంపై కూడా ఫోకస్ పెట్టిన అధికారులు.. శాశ్వత పరిష్కారానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసే పనిలో ఉన్నారు. ఇటు అనకాపల్లి వెళ్లే వాహనాలు, అటు భోగాపురం వైపు వెళ్లే వాహనాలకు ఆనందపురం జంక్షన్ దగ్గర ట్రాఫిక్ ఫ్రీ జర్నీ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ఢీకొన్న ఆకాశ ఎయిర్ స్పైస్‌జెట్ విమానాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇవాళ (గురువారం) ఒక పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. రన్‌వేపై ట్యాక్సీయింగ్ చేస్తున్న సమయంలో ఆకాశ ఎయిర్ స్పైస్‌జెట్ చెందిన రెండు విమానాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి.విమానాశ్రయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ ఘటన విమానాలు టేకాఫ్‌కు సిద్ధమవుతున్న సమయంలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో స్పైస్‌జెట్ విమానం కుడి వైపు వింగ్లెట్ దెబ్బతినగా, పార్క్ చేసి ఉన్న ఆకాశ ఎయిర్ విమానం యొక్క వెనుక భాగం దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ప్రయాణికులకు కానీ, విమాన



సిబ్బందికి కానీ ఎటువంటి గాయాలు కాలేదు. అందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తీవ్రంగా స్పందించింది. రన్‌వేపై విమానాల కదలికల విషయంలో ఎక్కడ లోపం జరిగిందనే అంశంపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. గ్రౌండ్ కంట్రోల్ సిబ్బంది లేదా పైలట్ల పొరపాటు ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

ఈ ప్రమాదం కారణంగా రెండు విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రయాణికులను మరో విమానంలో పంపించేందుకు ఆయా ఎయిర్‌లైన్స్ ఏర్పాట్లు చేశాయి. ఈ హఠాత్‌పరిణామంతో ఎయిర్‌పోర్ట్‌లో కాసేపు గందరగోళం నెలకొంది. రన్‌వేపై ఇలా విమానాలు ఢీకొనడం భద్రతా పరంగా పెద్ద లోపంగా భావిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# డీలిమిటేషన్ బిల్లుపై ప్రతిష్టంభన.. ఎంపీలంతా హాజరుకావాలని కాంగ్రెస్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటపడుతున్నట్టు తెలుస్తోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం. కేంద్రం తీసుకొస్తున్న ఈ బిల్లుల ద్వారా లోక్ సభ, అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్ అమలును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ ప్రక్రియను డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.



పశ్చిమ బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అందరూ పార్లమెంట్‌కు హాజరుకావడం కష్టమవుతోందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోష్ తెలిపారు. అయితే.. టీఎంసీ వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. విపక్ష ఎంపీలు ఓటింగ్‌కు హాజరు కాకపోతే అది ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని హెచ్చరించినట్టు సమాచారం. అన్ని పార్టీలు తప్పనిసరిగా హాజరై బిల్లును వ్యతిరేకించాలని ఆయన కోరారు.

ఇదిలా ఉండగా.. తమిళనాడులోనూ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ డీఎంకే ఎంపీలు పూర్తి స్థాయిలో హాజరవుతారని ఆ పార్టీ ప్రతినిధి టీఆర్.బాలు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని కొందరు విపక్ష నేతలు ఇప్పటికే తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళా రిజర్వేషన్ కాలంగా మారింది.

# అమిత్ షా వర్సెస్ అఖిలేశ్.. లోక్‌సభలో వాడీవేడి చర్చ

న్యూఢిల్లీ :మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లులపై లోక్‌సభలో నేడు సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, హోం మంత్రి అమిత్ షాల మధ్య వాడీ వేడి చర్చ జరిగింది. ఈ ప్రక్రియను జనగణనతో ప్రారంభించాలని అఖిలేశ్ యాదవ్ తొలుత సూచించారు. కులగణనను కేంద్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌పై కేంద్రం దూడుకులో అర్థం ఏమిటని ప్రశ్నించారు. 'మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రం ఎందుకు అంత తొందర ప్రదర్శిస్తోంది. మొదటగా జనగణనతో ఈ ప్రక్రియను స్టార్ట్ చేయాలి' అని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్‌కు తన పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. కానీ డీలిమిటేషన్ ద్వారా రిజర్వేషన్ అమలును వ్యతిరేకిస్తున్నామని అన్నారు.



ఈ వాదనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఘాటుగా స్పందించారు. 'దేశంలో ప్రస్తుతం జనగణన ప్రారంభమైంది. ఆ తరువాత కుల ఆధారిత సెన్సెస్ కూడా ఉంటుంది. ప్రస్తుతం గృహ గణన జరుగుతోంది. ఇళ్లు కులాల వారీగా ఉండవు. కుదిరితే ఇళ్లకు కూడా సమాజ్‌వాదీ పార్టీ కులాన్ని జోడిస్తుంది. కులగణనతో పాటు జనగణన జరుగుతుందని నేను సభకు హామీ ఇస్తున్నాను' అని హోం మంత్రి అమిత్ షా అన్నారు.

# మా అభిప్రాయాన్ని ముందే చెప్పాం.. రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై సోనియా గాంధీ



న్యూఢిల్లీ : మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన బిల్లులను నేడు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్, హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభ ముందుకు తీసుకొచ్చారు. 131వ రాజ్యాంగసవరణ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను మంత్రి మేఘ్‌వాల్ ప్రవేశపెట్టగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాలకు సంబంధించిన బిల్లును అమిత్ షా సభ ముందు పెట్టారు. బిల్లులను అనుమతించాలా? వద్దా? అన్న అంశంపై ఓటింగ్ జరగ్గా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు. ఈ బిల్లులపై 12 గంటల పాటు చర్చ జరగనుంది. అవసరమైతే సమయాన్ని స్పీకర్ పొడిగిస్తారని కేంద్రం పేర్కొంది. రేపు సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ జరిగే అవకాశం ఉంది.

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఢీకొన్న రెండు విమానాలు.. తృటిలో తప్పిన పెనుప్రమాదం

న్యూఢిల్లీ :దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఇవాళ సాయంత్రం రెండు విమానాలు పరస్పరం ఢీకొన్నాయి. విమానాలు ఒకదానికొకటి స్వల్పంగా ఢీకొనడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఆ విమానాలు ఏమాత్రం వేగంగా ఢీకొన్నా భారీగా ప్రాణనష్టం జరిగేది. ట్యాక్సీ వేపై ఆకాశ ఎయిర్ స్పైస్‌జెట్‌చెందిన రెండు విమానాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ప్రయాణికులు, సిబ్బంది సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

విమానాశ్రయ వర్గాలు వెల్లడించిన సమాచారం ప్రకారం.. స్పైస్‌జెట్‌కు చెందిన బోయింగ్ బీ737-700 విమానం ట్యాక్సీయింగ్



చేస్తుండగా ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో హైదరాబాద్‌కు బయలుదేరేందుకు సిద్ధంగా ఉన్న ఆకాశ ఎయిర్ విమానం అక్కడ నిలిపి ఉంది. వేగంగా వస్తున్న స్పైస్‌జెట్ విమానం కుడి రెక్క నిలిపి ఉన్న ఆకాశ విమానం తోక భాగంలోని స్టెబిలైజర్‌ను తాకింది. దాంతో రెండు విమానాల భాగాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటనపై ఆకాశ ఎయిర్ వెంటనే స్పందించింది.తమ విమానం ఆగి ఉన్నప్పుడు మరో విమానం వచ్చి ఢీకొట్టినట్లు ప్రాథమికంగా తెలిసిందని సంస్థ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు, సిబ్బంది అందరినీ సురక్షితంగా విమానం నుంచి దించామని, హైదరాబాద్ వెళ్లాల్సిన ప్రయాణికుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. కాగా దెబ్బతిన్న రెండు విమానాలను అధికారులు పరిశీలన కోసం బేకు తరలించారు. ఈ ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ విచారణ జరిపే అవకాశం ఉంది.

# ఢిల్లీ పీఠంపై 'మానుకోట' విజయకేతనం. రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**భారత పార్లమెంట్‌లో ప్రతిధ్వనించిన తెలంగాణ గొంతుక:ద**
**రాజ్యసభలో అడుగుపెట్టిన ప్రజానేత.**
**తెలంగాణ భవన్‌లో వేం నరేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ నాయకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్.**
**కేసముద్రం నుంచి ఢిల్లీ దాకా జన జాతర. దేశ రాజధానిలో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు.**
**సేవకు దక్కిన సమున్నత గౌరవం: అభివృద్ధి ప్రదాత ప్రస్థానంలో చారిత్రాత్మక మైలురాయి.**



నమస్తే భారత్ :-కేసముద్రం

దేశ రాజధాని నడిబొడ్డున మహబూబాబాద్ ఆత్మగౌరవ నినాదం మార్మోగింది. కేసముద్రం మట్టిలో పుట్టి, ప్రజా సమస్యలే ఊపిరిగా ఎదిగి, అంచెలంచెలుగా రాజకీయ శిఖరాలను అధిరోహించిన ధీశాలి, మాజీ శాసనసభ్యుడు, ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు వేం నరేందర్ రెడ్డి నేడు రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. భారత ప్రజాస్వామ్య దేవాలయం సాక్షిగా ఆయన బాధ్యతలు స్వీకరిస్తుంటే, తెలంగాణ రాజకీయ యవనికపై ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. అభివృద్ధి ప్రదాతకు నీరాజనం: చిలువేరు సమ్మయ్య గౌడ్ఈ చారిత్రక వేడుక సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో పండుగ వాతావరణం నెలకొంది. సమ్మి గుడ్ ఫౌండేషన్ అధినేత, జిల్లా కాంగ్రెస్ అగ్ర నాయకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్.తన అభిమాన నాయకుడిని కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేస్తూ తన గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ భావోద్వేగంతో కూడిన అద్భుతమైన ప్రసంగం చేశారు వేం నరేందర్ రెడ్డి కేవలం ఒక పేరు కాదు, అది ఒక నమ్మకం. కేసముద్రం అభివృద్ధికి నిరంతరం పరితపించే ఆయన వ్యక్తిత్వం, పట్టుదలే నేడు ఆయనను దేశ అత్యున్నత సభలో అడుగుపెట్టేలా చేశాయి. మహబూబాబాద్ గడ్డ రుణం తీర్చుకునేందుకు ఆయనకు దక్కిన సమున్నత గౌరవం ఇది. జాతీయ స్థాయిలో మన ప్రాంత సమస్యలను వినిపించే ఒక ధీర గొంతుక రాజ్యసభలో ప్రతిధ్వనించబోతుండటం మనందరికీ గర్వకారణం, అని సమ్మయ్య గౌడ్ కొనియాడారు.తమ ప్రియతమ నాయకుడి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని కళ్లారా చూసేందుకు మహబూబాబాద్, కేసముద్రం మరియు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి కాంగ్రెస్ సైన్యం పోటెత్తింది. వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఢిల్లీ వీధులు కిక్కిరిసి పోయాయి. 'మన నరేందర్ రెడ్డి.మన గర్వం' అంటూ చేసిన నినాదాలు ఢిల్లీ కోటను తాకాయి. తమ నేత జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతుండటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.అట్టడుగు స్థాయి నుంచి అగ్రస్థాయి వరకు నరేందర్ రెడ్డి సాగించిన ఈ రాజకీయ ప్రయాణం ఒక అద్భుత కావ్యం .గురువారం ఆయన రాజ్యసభ సభ్యుడిగా అడుగుపెట్టడం తెలంగాణ రాజకీయ చరిత్రలో, ముఖ్యంగా మహబూబాబాద్ గడ్డపై ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుగులోత్ దస్రు నాయక్,అల్లం నాగేశ్వర్ రావు,బానోత్ వెంకన్న నాయక్,నీలం దుర్గేష్,రావుల మురళీ,బండారు వెంకన్న, బండారు దయాకర్, అంబటి మహేందర్ రెడ్డి,పోలేపాక నాగరాజు, బండారు కృష్ణ,సతీష్, గుంజపొడుగు రాజశేఖర్, నవీన్ రెడ్డి తదితరులు.

# ఘజియాబాద్‌లో ఘోర అగ్నిప్రమాదం.. 200 గుడిసెలు దగ్ధం.. కొనసాగుతున్న సహాయక చర్యలు

ఉత్తర ప్రదేశ్ :ఉత్తర ప్రదేశ్‌లో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఒక మురికి వాడలో జరిగిన ఈ ప్రమాదంలో దాదాపు 200 గుడిసెలు దగ్ధమ య్యాయి. ఈ ఘటన ఉత్తర ప్రదేశ్, ఘజి యాబాద్ జిల్లా, ఇందిరాపురం పరిధిలోని కనవాని అనే గ్రామంలో గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఒక మురికివాడలో 500 గుడిసెల వరకు ఉన్నాయి. అయితే, మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో మంటలు వేగంగా వ్యాపించాయి. అన్నీ గుడిసెలే కావడం, చుట్టు కలప, ప్లాస్టిక్ వంటి పదార్థాలు ఉండటంతో మంటలు ఇతర గుడిసెలకు వేగంగా వ్యాపించాయి.నిమిషాల వ్యవధిలోనే మంటలు భారీ ఎత్తున ఎగసిపడ్డాయి. అలాగే, ఆ గుడిసెల్లో ఉన్న సిలిండర్లు కూడా భారీ శబ్దంతో పేలిపోయాయి. ఈ ఘటనలో దాదాపు 200 వరకు గుడిసెలు దగ్ధమైనట్లు అంచనా. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, అధికారులు, ఇతర రెస్క్యూ బృందాలు భారీ ఎత్తున అక్కడికి చేరుకున్నాయి. కానీ, మంటలు వేగంగా వ్యాపిస్తుండటంతో వాటిని సులభంగా ఆర్పడం వీలుకాలేదు. దీంతో నోయిడాతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా అగ్నిమాపక వాహనాల్ని రప్పించారు. 22 ఫైర్ ఇంజిన్లు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ఈ ప్రదేశంలో ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంటలను అదుపు తెచ్చేందుకు, ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం కారణంగా చుట్టుపక్కల పెద్ద ఎత్తున పొగ వ్యాపించింది.దాదాపు పది కిలోమీటర్ల దూరం నుంచి కూడా పొగ కనిపించిందని స్థానికులు అంటున్నారు. ఈ అగ్నిప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే, ఈ ఘటనపై ఇప్పటివరకు అందుతున్న సమాచారం ప్రకారం.. ఎవరికీ ఎలాంటి ప్రాణ హానీ జరగలేదని తెలుస్తోంది. వందల మంది మాత్రం ప్రమాదం కారణంగా

# మనవరాలిని గేటుకు కట్టేసి ఎండలో ఉంచిన పోలీస్ అధికారిణి.. సస్పెన్షన్

చండీగఢ్: ఒక పోలీస్ అధికారిణి తన మనవరాలి పట్ల దారుణంగా ప్రవర్తించింది. ఐదేళ్ల బాలికను ఇంటి గేటుకు కట్టేసి మండుటెండలో వదిలేసింది. ఆ చిన్నారి ఏడ్వటాన్ని చూసి స్థానికులు కట్టు విప్పారు. ఇది పోలీసుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఆ పోలీస్ అధికారిణిని సస్పెండ్ చేశారు. పంజాబ్‌లోని ఫరీద్‌కోట్‌లో ఈ సంఘటన జరిగింది. ఏఎస్ఐ సరబ్‌జిత్ కౌర్, ఫరీద్‌కోట్‌లోని మహిళా సహాయ కేంద్రం (మహిళా మిత్ర) విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం తన మనవరాలి పట్ల ఆమె దారుణంగా ప్రవర్తించింది. ఆ బాలికను ఇంటి గేటుకు కట్టేసింది. మండుటెండలో వదిలేసింది. ఈ నేపథ్యంలో ఆ చిన్నారి బాధతో ఏడ్వటాన్ని పొరుగువారు గమనించారు. ఆ బాలిక కట్లు విప్పి రక్షించారు.కాగా, పొరుగువారు రికార్డ్ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్



అయ్యింది. ఇది పోలీసుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో పోలీస్ అధికారులు చర్యలు చేపట్టారు. ఏఎస్ఐ సరబ్‌జిత్ కౌర్‌ను సస్పెండ్ చేశారు. చిన్నారిని హింసించడంపై దర్యాప్తు చేస్తున్నారు.మరోవైపు ఆ బాలిక తల్లిదండ్రులు పోర్చుగల్‌లో నివసిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ చిన్నారి సంరక్షణ బాధ్యతను సరబ్‌జిత్ కౌర్‌కు అప్పగించినట్లుగా తెలిసిందన్నారు. పిల్లల సంరక్షణ కమిటీకి ఆ బాలికను అప్పగించినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# లైంగిక వేధింపులు, మత మార్పిడి ఆరోపణలు.. ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం ఇచ్చిన నాసిక్ టీసీఎస్

నాసిక్: నాసిక్‌లోని టీసీఎస్ క్యాంపస్‌లో ఇటీవల లైంగిక వేధింపులు, మత మార్పిడి ప్రయత్నం వంటి ఘటన బయటపడిన సంగతి తెలిసిందే. నాసిక్‌లోని టీసీఎస్ బీపీవో యూనిట్‌లో తమను కొందరు ముస్లిం యువకులు, ఒక యువతి కలిసి మతం మారాలని ఒత్తిడి తేవడంతోపాటు, లైంగిక వేధింపులకు పాల్పడ్డట్లు ఎనిమిది మంది అమ్మాయిలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు ఈ ఆరోపణలు నిజమే అని గుర్తించి నిందితులను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశం ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది.ఈ నేపథ్యంలో నాసిక్‌లోని టీసీఎస్ క్యాంపస్‌లో గందరగోళ పరిస్థితి ఎదురైంది. అందుకే ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం సదుపాయం కల్పిస్తూ టీసీఎస్





ఆదేశాలు జారీ చేసింది. అక్కడి 150 మంది ఉద్యోగులకు ఈ అంశంపై ఆదేశాలు జారీ చేసింది. గురువారం నుంచి వర్క్ ఫ్రం హోం వర్తిస్తుంది. నాసిక్ కేసుకు సంబంధించి ఈ దారుణానికి ప్రధాన సూత్రధారి అక్కడి హెచ్ఆర్ మేనేజరే అని తేలింది. సీనియర్ల వేధింపులపై బాధితులు హెచ్ఆర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఆమె వాటిని పట్టించుకోలేదు. పైగా, నిందితులకే మద్దతుగా మాట్లాడింది. బాధితుల ఫిర్యాదుల్ని తొక్కిపెట్టడం, అవి పై అధికారుల వరకు వెళ్లకుండా చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ ఘటనల్లో ఆమే మాస్టర్ మైండ్ అని పోలీసులు అంటున్నారు. ఈ కేసుకు సంబంధించి 78 అనుమానిత కాల్ రికార్డ్స్, మెయిల్స్, చాట్స్‌ను పోలీసులు కనుగొన్నారు. ఈ కేసు విచారణ కోసం ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. టీసీఎస్ సంస్థ కూడా దీనిపై స్పందించింది. ఈ ఘటనల్ని తాము సమర్థించబోమని, తమ ఆఫీసుల్లో వేధింపుల్ని ఉపేక్షించబోమని స్పష్టం చేసింది. నిందితుల్ని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది.

# 'ఇడ్లీ దోసె సాంబార్' పాటతో అవమానించారు.. బీసీసీఐకి సీఎస్కే ఫిర్యాదు

ఐపీఎల్ ఆరంభ సీజన్ నుంచి చెన్నై సూపర్ కింగ్స్‌రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు హోరాహోరీగా తలపడడం చూశాం. మైదానంలో 'నువ్వానేనా' అన్నట్టు ఆడే ఈ రెండు జట్ల మధ్య కొత్త రగడ మొదలైంది. ఆర్సీబీ సొంత మైదానంలో తమకు జరిగిన అవమానంపై చెన్నై ఫ్రాంచైజీ భగ్గుమంటోంది. చిన్నస్వామి స్టేడియంలో 'ఇడ్లీ, దోసె, సాంబార్' పాటతో తమను అవమానించారని భారత క్రికెట్ నియంత్రణ మండలి సీఎస్కే ఫిర్యాదు చేసింది. చిన్నస్వామి డీజేపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బీసీసీఐని కోరింది చెన్నై యాజమాన్యం. లీగ్ దశలో భాగంగా ఏప్రిల్ 5న చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ, చెన్నై సూపర్ కింగ్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో బెంగళూరు 250 పరుగుల భారీ స్కోర్ కొట్టింది. ఛేదనలో సీఎస్కే బ్యాటర్లు తడబడ్డారు. అసలే ఓవైపు మ్యాచ్ చేజారుతున్న చెన్నై జట్టును 'ఇడ్లీ, దోసె, సాంబార్, చట్నీ' పాటతో మరింత విసిగించాడు డీజే. ఈ పాట ద్వారా దక్షిణాది సంప్రదాయాన్ని, తమను అవమానించారని సీఎస్కే యాజమాన్యం ఆగ్రహం వ్యక్తం చేసింది.

'డీజే ఎవరైనా తమ సొంత జట్టుకు మద్దతునిస్తారు. అయితే.. చిన్నస్వామి స్టేడియంలో మాత్రం ప్రత్యర్థి జట్టును, ఆటగాళ్లను అవమానించేలా డీజే ప్రవర్తించాడు. మా బ్యాటర్లు ఔటైనప్పుడు డీజే అభ్యంతరంగా కామెంట్లు చేశాడు. అందుకని అతడిపై బీసీసీఐకి ఫిర్యాదు చేశాం. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరాం' అని సూపర్ కింగ్స్ సీఈవో కాశీ విశ్వనాథన్ తెలిపాడు. 'ఇడ్లీ, దోసె, సాంబార్, చట్నీ' పాటను గనా అప్పు అనే సంగీతకారుడు



రూపొందించాడు. అయితే.. ఈ పాటను ఇరుజట్ల మ్యాచ్ సమయంలో డీజే ప్లే చేయడంతో చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం, ఆట గాళ్లు, అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పద్దెనిమిదో సీజన్‌లోనూ సీఎస్కేతో మ్యాచ్‌కు ముందు తమ వికెట్ కీపర్ జితేశ్ శర్మ ఇడ్లీ, దోసె, సాంబార్, చట్నీ పాట పాడుతున్న వీడియోను ఆర్సీబీ పోస్ట్ చేసింది.

## కెప్టెన్సీ నుంచి ఇషాన్, ఆ ప్లేయర్ ఔట్ స్టార్ ఆల్ రౌండర్ రీ ఎంట్రీ



సన్ రైజర్స్ జట్టులో కీలక మార్పులు. ఐపీఎల్‌లో రెండో విజయం నమోదు చేసుకున్న సన్‌రైజర్స్ ఈ నెల 18న ఉప్పల్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరగబోయే కీలక మ్యాచ్‌కు ముందు జట్టులో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. జట్టులో కీలక ఆటగాడు గాయం కారణంగా దూరమయ్యాడు. ఆ స్థానంలో మరో బౌలర్ ఎంట్రీ ఇచ్చాడు. కాగా, ఇషాన్ కిషన్ కెప్టెన్సీ నుంచి తప్పుకోనున్నాడు. సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్న ఇషాన్ కిషన్ ఆ బాధ్యతల నుంచి తప్పుకొనే సమయం ఆసన్నమైంది. ఇదే సమయంలో జట్టులోనూ మార్పులు జరగుతున్నాయి. ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ బ్రైడన్ కార్స్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికే దూరమయ్యాడు. ప్రాక్టీస్ సమయంలో కుడి చేతికి గాయం కావడంతో అతను ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఇది ఆరెంజ్ ఆర్మీకి ఇబ్బందిగా కనిపిస్తోంది. ఇదే సమయంలో అతడి స్థానంలో యాజమాన్యం శ్రీలంక యువ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ దిల్షాన్ మధుశంకను రూ. 75 లక్షలకు జట్టులోకి తీసుకుంది. మధుశంక స్వింగ్ బౌలింగ్ తో బ్యాటర్లను ముప్పు తిప్పులు పెట్టగలడు. కాగా, ఫిట్‌నెస్ సమస్యలతో ఫస్ట్ హాఫ్ మ్యాచ్‌లకు దూరమైన కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తిరిగి జట్టులోకి రానుండటం ఊరటనిచ్చే అంశం. ఆస్ట్రేలియాలో ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకుని, ఈ నెల 25న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌కు అవకాశం ఉంది.

## పంజాబ్ మ్యాచ్ లో రోహిత్ ఆడతాడా ముంబై క్లారిటీ..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ ముంబై ఇండియన్స్ పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో కేవలం ఒకటి గెలిచి మూడు ఓడిపోయింది. అదే సమయంలో రాయల్ ఛాలెంజర్స్ తో ఆడిన గత మ్యాచ్ లో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ గాయపడ్డాడు. అదీ బ్యాటింగ్ చేస్తూ గాయపడ్డాడు. దీంతో ఇవాళ పంజాబ్ కింగ్స్ తో జరిగే మ్యాచ్ వేళ రోహిత్ శర్మ లేకుండానే ముంబై ఇండియన్స్ బరిలోకి దిగబోతోందా అన్న చర్చ జరుగుతోంది.

పంజాబ్ కింగ్స్‌తో జరిగే మ్యాచ్‌లో రోహిత్ శర్మ పాల్గొనడంపై మ్యాచ్ ముందు నిర్ణయం తీసుకుంటామని ముంబై ఇండియన్స్ ప్రకటించింది. అంటే అప్పటివరకూ రోహిత్ ను ఆడించడంపై ముంబై ఇండియన్స్ వేచి చూసే అవకాశాలు ఉన్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఛేజింగ్ చేస్తుండగా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు గాయపడ్డ రోహిత్ శర్మ.. ఆరో ఓవర్‌లో మైదానం వీడాల్సి వచ్చింది.

ఆ ఓవర్ ప్రారంభానికి ముందే రోహిత్‌కు టీమ్ ఫిజియో చికిత్స అవసరమైంది. దీంతో ఆట కూడా ఆలస్యమైంది. రోహిత్ తర్వాతి బంతిని ఎదుర్కోవడానికి తిరిగి వచ్చినప్పటికీ, కేవలం ఒక డిఫెన్సివ్ షాట్ ఆడి గాయంతో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.

## దోస్త్ ప్రాణాలు కాపాడేందుకు వాట్సాప్ గ్రూప్.. ఆపన్న హస్తం అందించిన సచిన్..

భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ కొన్నాళ్లుగా ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి అతడు కోలుకున్నట్టే కనిపిస్తున్నా ఇంకా పూర్తి స్థాయిలో మెరుగవ్వలేదు. ఇటీవలే కాంబ్లీ ఆరోగ్యం క్షీణించసాగింది. దాంతో, తన చిన్నప్పటి దోస్త్ కాంబ్లీని మునపటి మనిషిని చేసేందుకు సచిన్ టెండూల్కర్ (ఝఙష్ట్రఱఅ ఎవఅఛబశ్రీఖఒతీ) ముందుకొచ్చాడు. ఇప్పటికే కాంబ్లీకి పలుమార్లు ఆర్థిక సాయం చేసిన సచిన్ ఈసారి వాట్సాప్ గ్రూప్‌లో భాగమయ్యాడు. ఏడాది క్రితం మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్‌తో వినోద్ కాంబ్లీ ఆస్పత్రిలో చేరాడు. ప్రస్తుతానికి అతడు ఆ సమస్య నుంచి కొద్దికొద్దిగా బయటపడుతున్నాడు. అయితే.. కాంబ్లీకి పక్షవాతం వచ్చే అకాశముందని వైద్యులు తెలిపారు. మెదడులో రక్తం గడ్డ కట్టిందని, చికిత్స ఆలస్యమైనందున అతడు స్ట్రోక్ ముప్పును ఎదుర్కొంటున్నాడని చెప్పారు. గత కొన్ని రోజులుగా కాంబ్లీ ఆరోగ్యం కాస్త మెరుగ్గానే ఉంది. నడవగలుగుతున్నాడు కానీ, అతడి జ్ఞాపకశక్తి మాత్రం ఆందోళన కలిగిస్తోంది. తరచూ చెకప్‌లు, ట్రీట్‌మెంట్ కారణంగా కాంబ్లీ వైద్యానికి అవసరమైన ఖర్చులు పెరగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో అతడికి మరింత ఆర్థిక సాయం, మానసిక మద్దతు కోసం స్నేహితుడైన మార్కస్ కౌటో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశాడు. ఇందులో మాజీ



ఆటగాళ్లు, కాంబ్లీ స్నేహితులు సభ్యులుగా ఉన్నారు. 'కాంబ్లీ స్నేహితులు, మాజీ ఆటగాళ్లతో కలిపి ఒక వాట్స?స్ప్ గ్రూప్ క్రియేట్ చేశాను. వీరంతా ఆర్థికంగా ఎంతో సాయం చేశారు' అని మార్కస్ వెల్లడించాడు. ఒకప్పుడు తనతో కలిసి ఆడిన కాంబ్లీకి సాయం చేసేందుకు వాట్సాస్ గ్రూప్‌లో చేరిన సచిన్.. ఆపన్న హస్తం అందిస్తున్నాడు. ఇదివరకు మాజీ ఆటగాళ్లు కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్.. వంటివాళ్లు కాంబ్లీకి ఆర్థిక సాయం చేసిన విషయం తెలిసిందే. చిన్నప్పటి నుంచి దోస్తులైన సచిన్, కాంబ్లీలు స్కూల్ వయసులోనే క్రికెట్‌లో సంచనం సృష్టించారు. 1988లో హ్యారిస్ షీల్డ్ టోర్నమెంట్‌లో విధ్వంసక ఆటతో విరుచుకుపడిన ఈ ఇద్దరు 664 పరుగులతో రికార్డు నెలకొల్పారు. భారత జట్టుకు ఆడిన కాంబ్లీ అత్యంత వేగంగా 10 వేల పరుగులు చేసినప్పటికీ.. సచిన్ లెక్క సుదీర్ఘ కాలం క్రికెట్ ఆడలేదు.

## భారీగా పెరిగిన బంగారం ధరలు.. మంట పుట్టిస్తున్న పసిడి



పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు ప్రపంచ దేశాలను గడగడలా డిసున్నాయి. ఇరాన్ యుద్ధం ఇప్పట్లో ముగిసేలా కనిపించకపోవడంతో, ఆ ప్రభావం నేరుగా బులియన్ మార్కెట్‌పై పడుతోంది. సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు మదుపరులు మొగ్గు చూపుతుండటంతో, పసిడి ధరలు చుక్కలను తాకుతున్నాయి. ఏప్రిల్ 16, గురువారం నాడు దేశవ్యాప్తంగా బంగారం ధరలు మరోసారి భారీగా ఎగబాకాయి. ఇరాన్–అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు కేవలం సరిహద్దులకే పరిమితం కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. చమురు దిగుమతులు నిలిచిపోతాయన్న ఆందోళనతో ఆసియా దేశాలు చమురు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. దీనివల్ల స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతుంటే, బులియన్ మార్కెట్ మాత్రం సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. నిన్నటి భారీ పెరుగుదలను కొనసాగిస్తూ, నేడు కూడా పసిడి తన దూకుడును ప్రదర్శించింది. దేశీయ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం గ్రా ముకు రూ. 22 పెరిగి రూ. 15,557 వద్దకు చేరింది. 22 క్యారెట్ల బంగారం గ్రాము ధర రూ. 20 పెరిగి రూ. 14,260 వద్ద ట్రేడ్ అవుతోంది. అంటే 100 గ్రాముల 24 క్యారెట్ల పసిడి కొనాలంటే ఇప్పుడు ఏకంగా రూ. 15,55,700 వెచ్చించాల్సిందే.

# ఐపీఎల్‌కు సీనియర్ పేసర్ దూరం.. ముంబై జట్టులో నెట్ బౌలర్..

పంతొమ్మిదో సీజన్‌లో పలు జట్లను గాయాలు వెంటాడుతున్నాయి. ఆరంభానికి ముందే కొందరు ఆటగాళ్లు టోర్నీకి దూరమవ్వగా.. తాజాగా మరో ఇద్దరూ ఐపీఎల్ నుంచి నిష్క్రమించారు. రెండో విజయంతో ఊపిరిపీల్చుకున్న చెన్నై సూపర్ కింగ్స్ పేసర్ ఖలీల్ అహ్మద్ సేవల్ని కోల్పోనుంది. మరోవైపు గాయంతో బాధ పడుతున్న ముంబై ఇండియన్స్ పేసర్ అథర్వ అంకొలేకర్ సైతం వైదొలిగాడు. ఈ కుర్రాడి స్థానంలో దేశవాళీ క్రికెట్‌లో మెరుస్తున్న 21 ఏళ్ల క్రిష్ భగత్ ముంబై తీసుకుంది.

ప్రతి సీజన్‌లో ఫేవరెట్లైన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి నిరాశ పరుస్తున్నాయి. ప్రధాన ఆటగాళ్ల వైఫల్యం.. పేసర్ల



గాయాలు ఈ రెండు జట్లను ఇబ్బంది పెడుతున్నాయి. సొంతగడ్డపై రెండు విజయాలతో ప్లే ఆ ఫ్స్ ఆశలు నిలబెట్టుకున్న సీఎస్కేకు ఊహించని షాక్ తగిలింది. ఇప్పటికే పేసర్ నాథన్ ఎల్లిస్ సేవల్ని కోల్పోయిన చెన్నైకి.. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఆడకపోవడం ఇబ్బందిగా మారింది. పైగా ఇప్పుడు సీనియర్ పేసర్ ఖలీల్ అహ్మద్ మిగతా మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడం లేదు. తొడ కండరాల గాయంతో బాధ పడుతున్న ఖలీల్ ఐపీఎల్‌కు దూరమయ్యాడని సీఈవో కాశీ విశ్వనాథన్ క్రిక్‌బజ్‌తో వెల్లడించాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్‌లో 4 ఓవర్లు బౌలింగ్ చేయలేకపోయిన ఖలీల్.. సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అతడి స్థానంలో ఎవరిని తీసుకోవాలి? అనేది ఇంకా సీఎస్కే ఖరారు చేయలేదు. నెట్ బౌలర్‌గా..ముంబై ఇండియన్స్ సైతం తమ స్క్వాడ్‌లో మార్పులు చేసింది. గాయంతో బాధ పడుతున్న యువ స్పిన్నర్ అథర్వ అంకొలేకర్ భగత్‌ను తీసుకుంది.

# చెన్నై సూపర్ కింగ్స్‌కు భారీ షాక్ టోర్నీ నుంచి స్టార్ ప్లేయర్ ఔట్..

2026 సీజన్‌లో వరుస విజయాలతో మళ్లీ ఫామ్‌లోకి వస్తున్న తరుణంలో ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ)కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ఖలీల్ అహ్మద్ గాయం కారణంగా ఈ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ఇప్పటికే కీలక ఆటగాళ్ల గాయాలతో సతమతమవుతున్న చెన్నైకి ఇది పెద్ద ఎదురుదెబ్బగా మారింది .ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభంలో వరుసగా మూడు ఓటములతో కుదేలైన చెన్నై సూపర్ కింగ్స్,గత రెండు మ్యాచ్‌ల్లో అద్భుత విజయాలతో ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది. అయితే,తాజాగా ఆ జట్టు ప్రధాన పేసర్ ఖలీల్ అహ్మద్ క్వాడ్రిసెప్స్ గాయం కారణంగా లీగ్ నుంచి వైదొలగడం ఆ జట్టు యాజమాన్యాన్ని,అభిమానులను ఆందోళనలో పడేసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన గత మ్యాచ్‌లో చెన్నై 32 పరుగుల తేడాతో విజయం సాధించినప్పటికీ, ఆ మ్యాచ్‌లోనే ఖలీల్‌కు గాయమైంది. ఇన్నింగ్స్ 17వ ఓవర్ వేస్తున్న సమయంలో తన కుడి తుంటి భాగంలో తీవ్రమైన నొప్పి రావడంతో,కేవలం ఐదు బంతులు మాత్రమే వేసి ఖలీల్ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. మిగిలిన ఒక బంతిని గుర్జపనీత్ సింగ్ పూర్తి చేశాడు. రికవరీకి 12 వారాల సమయం.."ఖలీల్‌కు గ్రేడ్ 2 టియర్ అయినట్లు



నిర్ధారణ అయింది. దీని నుండి కోలుకోవడానికి కనీసం 10 నుండి 12 వారాల సమయం పడుతుంది"అని ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి. ఈ సీజన్‌లో ఖలీల్ ఇప్పటివరకు 5 మ్యాచ్‌ల్లో 2 వికెట్లు తీసినప్పటికీ, 8.67 ఎకానమీతో చెన్నై బౌలర్లలో రెండో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. ముఖ్యంగా కొత్త బంతితో స్వింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టడంలో ఆయనది కీలక పాత్ర.

గాయాల 'సూపర్' కింగ్స్‌ఈ సీజన్ ప్రారంభం నుండి సిఎస్‌కేను గాయాలు వెంటాడుతూనే ఉన్నాయి:

ఎంఎస్ ధోనీ: జట్టు వెన్నెముక ధోనీ 'కాఫ్ ఇంజూరీ'కారణంగా ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు.

నాథన్ ఎల్లిస్:సీజన్ ప్రారంభానికి ముందే టోర్నీ నుండి వైదొలగగా,అతని స్థానంలో వచ్చిన స్పెన్సర్ జాన్సన్ కూడా గాయం కారణంగా ప్రస్తుతం అందుబాటులో లేడు.

డెవాల్డ్ బ్రెవిస్:ఈ యువ సంచలనం కూడా గాయం కారణంగా మొదటి మూడు మ్యాచ్‌లకు దూరమయ్యాడు.

ఖలీల్ స్థానంలో చెన్నై యాజమాన్యం కొత్త ఆటగాడిని తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతానికి జట్టులో ఉన్న సిమర్జీత్ సింగ్ లేదా తుషార్ దేశ్‌పాండేపై జట్టు మరింత భారం వేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరగబోయే కీలక మ్యాచ్‌కు ముందు స్పెన్సర్ జాన్సన్ కోలుకోకపోతే,చెన్నై బౌలింగ్ విభాగం మరింత బలహీనపడే అవకాశం ఉంది. వరుస విజయాలతో టైటిల్ రేసులోకి దూసుకువద్దామనుకున్న సిఎస్‌కేకు,ఖలీల్ దూరం కావడం ఒక పెద్ద సవాలే. బౌలింగ్ విభాగంలో కొత్త బంతిని పంచుకునే ప్రధాన అస్త్రం లేకపోవడం ఆ జట్టు కెప్టెన్‌కు తలనొప్పిగా మారింది. అయితే,సంక్షోభంలో ఉన్నప్పుడు సరికొత్త వ్యూహాలతో తిరుగుబాటు చేయడం చెన్నైకి అలవాటే. మరి ఈ గాయాల గండం నుండి గట్టెక్కి 'ఎల్లో ఆర్మీ' ప్లే ఆఫ్స్ రేసులో నిలుస్తుందో లేదో వేచి చూడాలి.


## అంతర్జాతీయ క్రికెట్‌కు సీనియర్ పేసర్ వీడ్కోలు.. కారణమిదే..



బంగ్లాదేశ్ క్రికెటర్ రూబెల్ హొస్సేన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. కొన్ని రోజులుగా గాయాలతో సతమవుతున్న రూబెల్ మూడు ఫార్మాట్ల నుంచి వైదొలుతున్నట్టు ప్రకటించాడు. ఐదేళ్ల క్రితం చివరి ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడిన ఈ పేసర్ తన రిటైర్మెంట్ వార్తను ఫేస్‌బుక్ వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. వన్డేల్లో అరంగేట్రంలోనే నాలుగు వికెట్లు తీసిన బంగ్లా బౌలర్‌గా చరిత్రకెక్కిన రూబెల్ ఇకపై దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారించనున్నాడు.

పసికూనగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన బంగ్లాదేశ్ సంచలన విజయాలతో నేడు పటిష్టమైన టీమ్‌గా ఎదిగింది. ఈ క్రమంలో రూబెల్ లాంటి పేసర్లు బంగ్లా క్రికెట్‌కు వెన్నుదన్నులా నిలిచారు. 2009లో తొలి వన్డే ఆడిన ఈ పేసర్ నాలుగు వికెట్లతో రికార్డు నెలకొల్పాడు. వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌పై నాలుగు వికెట్లతో వార్తల్లో నిలిచిన రూబెల్ సుదీర్ఘ కెరీర్‌ను ముగించాడు. ఓవైపు గాయాలు వేధిస్తుండడం.. జాతీ య జట్టులో కుర్రాళ్లు పాతుకుపోవడం కారణంగా వీడ్కోలుకు సరైన సమయమని భావించాడీ స్పీడ్‌స్టర్. 'నేను పేస్ బౌలర్ రూబెల్ హొస్సేన్. బంగ్లాదేశ్ తరఫున 27 టెస్టులు, 104 వన్డేలు, 28 టీ20లు ఆడాను. జాతీయ జట్టుకు ఆడడమంటే చాలా ఇష్టం. కానీ, ఏదో ఒక దశలో అంతర్జాతీయ క్రికెట్‌ను వదిలేయాల్సిన అవసరం ఉంది. ఆ ఉద్దేశంతోనే నేను రిటైరవుతున్నా. అయితే.. దేశవాళీ క్రికెట్‌లో మాత్రం కొనసాగుతాను. ఈ సందర్భంగా నా కుటుంబానికి, స్నేహితులకు, మీడియాకు, అభిమానులకు ధన్యవాదాలు తెలయజేస్తున్నా.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు..



భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఇవాళ (గురువారం) ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ విరామ సమయంలో కుటుంబసభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్న సింధుకు టీటీడీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆమెకు వేదాశీర్వచనం చేసి, శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా పీవీ సింధు మాట్లాడుతూ.. స్వామివారిని దర్శించుకోవడం ఎప్పుడూ ఒక గొప్ప అనుభూతిని ఇస్తుందని అన్నారు. రాబోయే అంతర్జాతీయ టోర్నమెంట్లలో తాను విజయం సాధించాలని వేంకటేశ్వర స్వామిని మొక్కుకున్నట్లు సింధు తెలిపారు. పీవీ సింధు ఆలయం నుంచి తిరిగి వెళ్తున్న సందర్భంగా పలువురు స్వామివారి భక్తులు ఆమెతో ఫోటోలు దిగేందుకు ఉత్సాహం చూపారు.

## ఆపద్బాంధవుడు హీరోయిన్ 'ఔరా అమ్మక చెల్లా' సాంగ్ రీక్రియేషన్ చూశారా..




విశ్వనాథ్ డైరెక్షన్‌లో చిరంజీవి, మీనాక్షి శేషాద్రి కాంబోలో వచ్చిన ఆపద్బాంధవుడు సినిమాలోనిదని తెలిసిందే.సినిమా వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా ఈ పాటకున్న క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. సాంగ్‌లో చిరంజీవి, మీనాక్షి శేషాద్రి డ్యాన్స్ సినిమాకే హైలెట్‌గా నిలుస్తుంది. లాంగ్ గ్యాప్ తర్వాత మళ్లీ ఆ పాటను రీక్రియేట్ చేసింది మీనాక్షి

ఔరా అమ్మక చెల్లా.. ఆలకించి నమ్మటమెల్లా.. అంత వింత గాథల్లో ఆనందలాలా..! ఈ ఆల్‌టైమ్ ఎవర్ గ్రీన్ సూపర్ హిట్ సాంగ్ తెలియని తెలుగు మూవీ, మ్యూజిక్ లవర్ ఉండరంటే అతిశయోక్తి కాదు. ఈ పాట కె

శేషాద్రి. 62 ఏండ్ల వయస్సులోనూ లంగావోణిలో హొయలు పోతూ ఆనాటి రోజులను గుర్తు తెచ్చేలా మీనాక్షి చేసిన డ్యాన్స్ వీడియో ఇప్పుడు
నెట్టింట వైరల్ అవుతోంది.

## అయ్యప్ప భక్తుల మధ్యలో పోలీస్ ఆఫీసర్.. ఆకట్టుకుంటున్న మోహన్ లాల్ కొత్త సినిమా లుక్


మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ వరుస ప్రయోగాలతో బాక్సాఫీస్ వద్ద తన జోరును కొనసాగిస్తున్నారు. గతేడాది 'తుడరుమ్' చిత్రంలో ట్యాక్సీ డ్రైవర్‌గా, 'హృదయ పూర్వం' లో ప్రేమికుడిగా వైవిధ్యమైన నటనతో మెప్పించిన ఆయన, ఇప్పుడు ఖాకీ చొక్కా ధరించి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తరుణ్ మూర్తి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ చిత్రానికి 'అతిమనోహరం' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. 'తుడరుమ్' వంటి విజయవంతమైన సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.మలయాళీల నుతన సంవత్సర పండుగ అయిన 'విషు' రోజున ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తూ చిత్ర బృందం అధికారిక ప్రకటన చేసింది. ఈ పోస్టర్‌లో శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప స్వామి భక్తుల మధ్య మోహన్ లాల్ పోలీస్ యూనిఫాంలో గంభీరంగా కనిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఇందులో ఆయన 'లవ్ లాజన్' అనే విభిన్నమైన పాత్రను పోషిస్తుండటం విశేషం. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాతో పాటు మోహన్



లాల్ చేతిలో 'పేట్రియాట్', అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'దృశ్యం 3' వంటి క్రేజీ ప్రాజెక్టులు కూడా ఉండటంతో మాలీవుడ్ వర్గాల్లో సందడి నెలకొంది.


## రక్తంతో తడిసిన చదరంగం.. సరికొత్త అవతారంలో సందీప్ కిషన్ 'పవర్ పేట' అనౌన్స్‌మెంట్

టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ చిత్ర పరిశ్రమలో 16 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తన తదుపరి భారీ ప్రాజెక్ట్ 'పవర్ పేట'ను అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి గతంలో పలువురు యంగ్ హీరోల పేర్లు వినిపించినప్పటికీ, చివరికి ఈ పవర్‌ఫుల్ పొలిటికల్ యాక్షన్ డ్రామాలో సందీప్ కిషన్ కథానాయకుడిగా ఖరారయ్యారు. కృష్ణ చైతన్య దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని 70ఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. "ప్రతి కదలికకు ఒక ధర ఉంటుంది"




అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా ప్రేమ, గౌరవం మరియు రాజకీయాల చుట్టూ తిరిగే కథతో ఉండబోతోంది. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, సాంకేతిక రంగంలో దిగ్గజాలు ఈ సినిమా కోసం పనిచేస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతాన్ని అందిస్తుండగా, మధి సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రక్తంతో తడిసిన చదరంగం బోర్డు మరియు విరిగిన పావులను చూపించడం సినిమాలోని ఇంటెన్సిటీని తెలియజేస్తోంది. ఒక సామాన్యుడు రాజకీయాల్లో శక్తివంతమైన నాయకుడిగా ఎదిగే క్రమాన్ని ఈ సినిమాలో ఎంతో లోతుగా చూపించబోతున్నారని సమాచారం.

## 'తస్సాదియ్య' అంటూ స్టెప్పులేసిన సమంత.. 'మా ఇంటి బంగారం' ఫస్ట్ సాంగ్ రిలీజ్




స్టార్ హీరోయిన్ సమంత రుత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. సమంత తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పై ఈ సినిమాను నిర్మిస్తుండగా.. తాజాగా ఈ చిత్రం నుండి ఫస్ట్ సింగిల్ 'తస్సాదియ్య' వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ ఈ చిత్రానికి అద్భుతమైన బాణీలు అందించగా.. 'తస్సాదియ్య' పాట ఒక ఫ్యామిలీ పార్టీ జోష్ నింపుతోంది.

## అఖిల్ 'లెనిన్' నుంచి అదిరిపోయే అప్‌డేట్.. 'ఎట్టా ఎట్టా' సాంగ్ వచ్చేసింది!


అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ 'లెనిన్' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ 'ఎట్టా ఎట్టా' వీడియో సాంగ్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. భాస్కరభట్ల ఈ పాటకు సాహిత్యం అందించగా.. థమన్, ఎస్ శ్రీ కృష్ణ కలిసి పాడారు. థమన్ సంగీతం అందించాడు. సాహిత్యంకిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున,




వంశీ ఐరటనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో ఒక వైవిధ్యమైన మాస్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న .

## నిఖిల్ 'స్వయంభూ' నుంచి మొదటి పాట ప్రోమో విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ' . ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' పాటకి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. దీనికి సంబంధించిన ఫుల్ పాటను ఈరోజు సాయంత్రం 6.03 గంటలకు



విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై
భారీ స్థాయిలో సందడి చేయనుంది.

## తాతకే షాక్ ఇచ్చిన మనవడు.. మోహన్‌బాబును ఆటపట్టించిన చిన్నారి అవ్రామ్

వెండితెరపై క్రమశిక్షణకు, గంభీరమైన వ్యక్తిత్వానికి మారుపేరుగా నిలిచే 'కలెక్షన్ కింగ్' మంచు మోహన్‌బాబును ఆటపట్టించాడు అతడి మనవడు అవ్రామ్. మంచు విష్ణు కుమారుడు, మోహన్‌బాబు మనవడు అయిన అవ్రామ్ భక్త మంచు తన తాతయ్యను ఆటపట్టించిన తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.


సాధారణంగా మోహన్‌బాబు గొంతు సవరించారంటేనే అందరూ ఎంతో వినయంగా, నిశ్శబ్దంగా ఉంటారు. కానీ, ఈ వీడియోలో మాత్రం సీన్ రివర్స్ అయింది. అవ్రామ్ అల్లరి చేస్తున్న సమయంలో మోహన్‌బాబు నెమ్మదిగా



సైలెంట్‌గా ఉండాలని వారించినా, ఆ చిన్నారి అస్సలు తగ్గలేదు. పైగా తాతయ్యనే అనుకరిస్తూ ఎంతో ముద్దుగా 'ఏంటీ బాబూ..' అంటూ ఎదురు ప్రశ్నించి నవ్వులు పూయించాడు. చివరకు తన అల్లరితో తాతయ్యను మురిపించి, ఎంతో స్టైల్‌గా 'బై బాబూ' అంటూ అక్కడి నుండి వెళ్ళిపోయాడు. ఎంతటి కఠినమైన క్రమశిక్షణ గల వారైనా మనవడి అల్లరి ముందు మెత్తబడాల్సిందేనని ఈ వీడియో నిరూపిస్తోంది. తన మనవడి మాటలకు మోహన్‌బాబు ముసిముసి నవ్వులు చిందిస్తూ ఉండిపోవడం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ క్యూట్ వీడియో చూసిన అభిమానులు తాతకు తగ్గ మనవడు, డైలాగ్ కింగ్ ముందే డైలాగులు కొడుతున్నాడుగా అంటూ కామెంట్లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు.

## ఓటీటీలోకి వచ్చేసిన 'ఉస్తాద్ భగత్ సింగ్'.. నెట్‌ఫ్లిక్స్‌లో పవర్ స్టార్ మాస్ జాతర మొదలు

మెగా అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ యాక్షన్ డ్రామా 'ఉస్తాద్ భగత్ సింగ్' డిజిటల్ ఎంట్రీ ఇచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ నెట్‌ఫ్లిక్స్‌లో గురువారం (ఏప్రిల్ 16, 2026) నుండి ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది. మార్చి 19న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా సరిగ్గా ఐదు వారాల తర్వాత బుల్లితెర ప్రేక్షకులను పలకరిస్తోంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ ఓటీటీ డీల్‌ను సొంతం చేసుకోవడం విశేషం. తెలుగుతో పాటు ప్రధాన దక్షిణాది భాషలు మరియు హిందీలో కూడా ఈ చిత్రం అందుబాటులో ఉంది.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ , మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్ అంటేనే ఒక వైబ్రేషన్. వీరిద్దరి కలయికలో 'గబ్బర్ సింగ్' తర్వాత వచ్చిన




'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం ఇప్పుడు డిజిటల్ వేదికపై సందడి చేస్తోంది. థియేట్రికల్ రన్ ముగించుకున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ వేదికగా గ్లోబల్ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధమైంది.ఈ సినిమా బాక్సాఫీస్ ఫలితం ఎలా ఉన్నా పవర్ స్టార్ క్రేజ్ దృష్ట్యా నెట్‌ఫ్లిక్స్ సంస్థ ఈ చిత్ర డిజిటల్ హక్కుల కోసం భారీ మొత్తాన్ని వెచ్చించింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం సుమారు 80 కోట్లకు ఈ డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. కేవలం 20 నిమిషాల్లోనే ఈ భారీ ఒప్పందానికి నెట్‌ఫ్లిక్స్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనే వార్త అప్పట్లో ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. గురువారం నుండి ప్రపంచవ్యాప్తంగా ఉన్న నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రైబర్లు తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ చిత్రాన్ని వీక్షించవచ్చు.మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్టా త్మకంగా నిర్మించిన ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ఆయన సంధించే తూటాల్లాంటి డైలాగులు, రాజకీయ వ్యంగ్యాస్త్రాలు అభిమానులకు పూనకాలు తెప్పిస్తాయి.

## మిల్కీ బ్యూటీకి మద్రాస్ హైకోర్టులో షాక్: 15 ఏళ్ల న్యాయ పోరాటం వృథా

స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాకు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురైంది. ఓ సబ్బుల కంపెనీతో సాగుతున్న సుదీర్ఘ న్యాయ వివాదంలో ఆమెకు నిరాశే ఎదురైంది. ఒప్పందం ముగిసిన తర్వాత కూడా తన ఫోటోలను వాడుకున్నారంటూ తమన్నా వేసిన కోటి రూపాయల నష్టపరిహారం పిటిషన్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. ఆమె సమర్పించిన ఆధారాల్లో స్పష్టత లేదని కోర్టు అభిప్రాయపడింది. 20 ఏళ్లుగా వెండితెరపై తన గ్లామర్‌తో అలరిస్తున్న తమన్నా ప్రస్తుతం ఓటీటీ ప్రాజెక్టులతో పాటు వైవిధ్యమైన సినిమాలతో బిజీగా గడుపుతున్నారు.

సినీ రంగంలో హీరో హీరోయిన్లకు బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ ద్వారా భారీ ఆదాయం లభిస్తుంది. అయితే, కొన్నిసార్లు అవే బ్రాండ్లు చట్టపరమైన చిక్కులకు దారితీస్తాయి. సరిగ్గా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు తమన్నా భాటియా . దాదాపు దశాన్నర కాలంగా ఆమె మద్రాస్ హైకోర్టులో చేస్తున్న పోరాటానికి తాజాగా తెరపడింది.

ఈ 'ప్రకటనల యుద్ధం' 2008లో మొదలైంది. అప్పట్లో తమన్నా క్రేజ్ మామూలుగా ఉండేది కాదు. ఆమె పాపులారిటీని చూసి 'పవర్ సోప్స్' అనే సంస్థ తమ ప్రచారకర్తగా ఒప్పందం చేసుకుంది. అగ్రిమెంట్



ప్రకారం 2009 అక్టోబర్ వరకు ఆమె చిత్రాలను వాడుకోవాలి. కానీ, గడువు ముగిసిన తర్వాత కూడా ఆ సంస్థ తమన్నా ఫోటోలను మార్కెట్లో వినియోగించిందని ఆమె తరపు న్యాయవాదులు ఆరోపించారు. దీనివల్ల ఆమెకు రావాల్సిన కొత్త బ్రాండ్ల అవకాశాలు దెబ్బతిన్నాయని, ఇందుకు పరిహారంగా రూ. 1 కోటి చెల్లించాలని 2010లో కోర్టు మెట్లెక్కారు.ఈ కేసు విచారణలో తమన్నా కొన్ని సబ్బు రేపర్లను, ఇంటర్నెట్ ఆధారాలను సాక్ష్యాలుగా చూపారు. అయితే, ఆ సబ్బులు అగ్రిమెంట్ గడువు ముగిసిన తర్వాతే తయారయ్యాయని నిరూపించడానికి బ్యాచ్ నంబర్లు లేదా కచ్చితమైన తేదీలు సరిగ్గా లేవని హైకోర్టు సింగిల్ బెంచ్ తేల్చిచెప్పింది. పైగా ఆమెకు జరిమానా కూడా విధించింది. దీనిపై ఆమె డివిజన్ బెంచ్‌కు అప్పీలు చేసినప్పటికీ అక్కడ కూడా ఆమెకు చుక్కెదురైంది. జస్టిస్ పి. వేల్మురుగన్ నేతృత్వంలోని ధర్మాసనం సింగిల్ బెంచ్ తీర్పునే సమర్థించింది. దీంతో 15 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తమన్నాకు నిరాశను మిగిల్చింది.కోర్టు కేసులు ఎలా ఉన్నా, తమన్నా తన కెరీర్‌ను మాత్రం అద్భుతంగా మలచుకున్నారు. 2005లో 'శ్రీ' సినిమాతో చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మారిపోయింది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla,
Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567